జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన
నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?
మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది
వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 7 సంచిక 78 | హైదరాబాద్, జూన్ 03 శనివారం 2023 | 8 పేజీలు | వెల : 5.00

### కన్నుల పండువగా రాష్ట్రావతరణ

# శతాబ్ది వేడుకలు..

## గంటన్నరపాటు సాగిన సీఎం కేసీఆర్ ప్రసంగం





హైదరాబాద్ : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయం వేదికగా తెలంగాణ రాష్ట్రావతరణ దశాబ్ది వేడుకలు శుక్రవారం కన్నుల పండువగా కొనసాగాయి. ఈ సందర్భంగా నూతన సచివాలయం ప్రజా ప్రతినిధులు, ఆహ్వానితులు, సచివాలయ ఉద్యోగులు, పలు శాఖల విభాగాల విభాగాధిపతులు, అధికారులు, వేలాది మంది సిబ్బందితో కళకళలాడింది.తొలుత ప్రగతి భవన్‌లో ఉదయం ముఖ్యమంత్రి కేసీఆర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అక్కడి నుంచి నేరుగా గన్‌పార్కులోని అమరవీరుల స్థూపం వద్దకు చేరుకున్నారు. అమరుల త్యాగాలను స్మరిస్తూ పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అక్కడ నుండి సెక్రటేరియట్‌కు చేరుకున్న సీఎం కేసీఆర్‌కు ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి సాదర స్వాగతం పలికారు. కేసీఆర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. వేదిక మీదకు చేరుకున్న అనంతరం తెలంగాణ అవతరణ దినోత్సవ సందేశాన్నిచ్చారు. తొమ్మిదేండ్లు పూర్తి చేసుకుని పదవ వసంతంలోకి అడుగుపెడుతున్న స్వయం పాలన, సాధించిన అభివృద్ధిని సీఎం కేసీఆర్ విశ్లేషణా త్మకంగా వివరించారు.తొమ్మిదేండ్ల క్రితం 2014 జూన్ 2 నాడు భారతదేశంలో 29వ రాష్ట్రంగా అవతరించిన తెలంగాణ, అనేక అడ్డంకులు దాటుకుంటూ ప్రగతి ప్రస్థానంలో సాగుతూ నేడు దేశానికే ఆదర్శంగా నిలిచిందని సీఎం అన్నారు. తెలంగాణ మోడల్‌గా కీర్తి ప్రతిష్టలందు కుంటున్న జన పాలన గురించి సీఎం కేసీఆర్ తన ప్రసంగంలో కూలంకషంగా వివరించారు. గంటన్నరపాటు సాగిన ప్రసంగం లో ఒక్కో రంగంలో సాధించిన అభివృద్ధిని మానవీయ కోణంలో సాగించిన పాలనాదార్శనికతను విశ్లేషించారు. వ్యవసాయం నుంచి మొదలుకొని ఆర్థిక రంగం వరకు అన్ని రంగాల్లోగుణాత్మక అభివృద్ధి సాధించడం వెనక జరిగిన ప్రభుత్వ కృషిని ప్రజల భాగస్వామ్యం గురించి సీఎం వివరించారు. తెలంగాణ సాధిస్తున్న ప్రగతి స్ఫూర్తిని దేశవ్యాప్తంగా విస్తరిస్తామని ఈ సందర్భంగా సీఎం స్పష్టం చేశారు.



### రెజ్లర్ల నిరసనకు మద్దతు పలికిన 1983 వరల్డ్ కప్ హీరోస్

డబ్ల్యూఎఫ్ఐ చీఫ్ బ్రిజ్‌భూషణ్ శరన్ సింగ్‌ను అరెస్ట్ చేయాలంటూ రెజ్లర్ల చేస్తోన్న ఆందోళనకు క్రమక్రమంగా అన్ని వర్గాల మద్దతు లభిస్తోంది. ఇప్పటికే ప్రపంచ రెజ్లింగ్ సమాఖ్య, అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ(ఐవోసీ) రెజ్లర్లకు అండగా నిలవగా, తాజాగా 1983 వరల్డ్ కప్ హీరోస్ టీం కూడా వారికి మద్దతు తెలిపింది. రెజ్లర్లు కష్టపడి సంపాదించిన పతకాలను గంగా నదిలో పడేయాలని తీసుకున్న నిర్ణయం పట్ల వారు ఆందోళన చెందుతున్నట్లు వెల్లడించింది.

## గూడ్స్ రైలును ఢీకొట్టిన కోరమండల్ ఎక్స్ ప్రెస్..వందల మందికి గాయాలు



పశ్చిమ బెంగాల్‌లోని హౌరా నుంచి తమిళనాడులోని చెన్నైకి వెళ్తున్న కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ రైలుకు ఘోర ప్రమాదం జరిగింది. 2023, జూన్ 2వ తేదీ సాయంత్రం 7 గంటల 20 నిమిషాలకు ఒడిశా రాష్ట్రం బాలాసోర్ ప్రాంతంలో గూడ్స్ రైలును ఢీకొట్టింది. 100 కిలోమీటర్ల వేగంతో వెళుతున్న ఈ రైలు.. గూడ్స్ రైలును ఢీకొనటంతో.. 3 స్లీపర్ కోచ్ లు వదిలి..మిగిలిన అన్ని బోగీలు పట్టాలు తప్పాయి. ప్రాథమిక సమాచారం ప్రకారం ఏడు బోగీలు ఒకటికి ఒకటి ఢీకొని భారీగా దెబ్బతిన్నాయి. ప్రమాదంలో 50 మంది చనిపోయినట్లు అధికారికంగా ప్రకటించారు. 170 మందికి పైగా గాయాలు అయ్యాయి. ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉన్నట్లు రైల్వే అధికారులు ప్రకటించారు. ఈ ఘటనతో పలు రైళ్లు రద్దు అయ్యాయి. ప్రమాదం విషయం తెలిసిన వెంటనే.. రైల్వే అత్యవసర విభాగాలు స్పాట్ కు చేరుకున్నాయి. సహాయ చర్యలు కొనసాగుతున్నాయి. ఈ ప్రమాదంలో పెద్ద సంఖ్యలో ప్రయాణికులు చిక్కుకున్నట్లుగా తెలుస్తోంది. కోరమండల్ ఎక్స్ ప్రెస్ చెన్నై నుంచి కోల్ కతా వెళుతుంది. ఒడిశా రాష్ట్రం బాలాసోర్ రైల్వే స్టేషన్ సమీపంలో యాక్సిడెంట్ జరిగింది. మృతుల సంఖ్య పెరగొచ్చని చెబుతున్నారు అధికారులు. రెండు రైళ్లు ఒకే లైన్ లో రావడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని అధికారులు చెబుతున్నారు. సిగ్నల్ లోపం కారణంగా రెండు రైళ్లు ఒకే ట్రాక్ పై వచ్చి ఢీకొట్టుకున్నాయి. ఈ ప్రమాదంలో కోరమాండల్ ఎక్స్ ప్రెస్ రైలు భారీగా ధ్వంసం అయింది.

# సకల జనుల సమ్మె ఐడియా అతనిదే..

## బిల్ పాస్ అయ్యేదాకా టెన్షన్ పడ్డాం: కోదండరాం



హైదరాబాద్ :తెలంగాణ కావాలనే తీవ్రమైన పోరాటం ప్రజల చైతన్య స్థాయికి సంకేతం అని ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. తెలంగాణ ఏర్పాటుపై గ్రామాల్లోని ప్రజలకు స్పష్టతం ఉండేదని చెప్పారు. మూడు సందర్భాల్లో ముగ్గురు వ్యక్తులను తనను ఇన్ స్పైర్ చేశారని..తన బాధ్యతను గుర్తు చేశారని కోదండరాం తెలిపారు. తెలంగాణ బిల్ ను పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన సమయంలో తీవ్ర ఆందోళనలో ఉన్నామన్నారు. బిల్ పాస్ అవుతుందా లేదా అన్న టెన్షన్ పడ్డామని..కాకపోతే ఎన్నికలు దాటాలి..ఎన్నికలు అయితే బిల్ మళ్లీ తెస్తారో లేదో అన్న ఆందోళనకు గురైనట్లు పేర్కొన్నారు. కానీ ఎప్పుడైతే తెలంగాణ బిల్ పాస్ అయినట్లు ప్రకటన వచ్చిందో అప్పుడు అందరి కళ్లలో నీళ్లు తిరిగాయని..అ సంఘటనను ఎప్పటికీ మర్చిపోలేమన్నారు.

**సకల జనుల సమ్మెకు ఐడియా అతనిదే...**

తెలంగాణ ఉద్యమంలో అనేక ఊర్లు తిరిగామని ప్రొఫెసర్ కోదండరామ్ అన్నారు. నల్గొండ జిల్లా తిరుమలగిరిలో ఓ మీటింగ్ కు వెళ్లినప్పుడు ఓ కళాకారుడు తనతో మాట్లాడారని..తెలంగాణ రావాలంటే అన్ని స్థంభించి పోవాలని..పరిపాలన సాగొద్దు.. ఆఫీసులు బంద్ కావాలి..రైళ్లు, బస్సులు నడవొద్దు..అలా అయితే తెలంగాణ వస్తుందని చెప్పాడన్నారు. ఆ తర్వాత భువనగిరిలో ఒక రిపోర్టర్.. తాము..మేం ఏం చేయమన్నా చేస్తం కానీ పాలన ఆగిపోవాలి..అని చెప్పాడని.. అక్కడి నుంచి సకల జనుల సమ్మెను ప్లాన్ చేశామని కోదండరాం వెల్లడించారు. స్టీరింగ్ కమిటీలో సకల జనుల సమ్మెను ప్రతిపాదించామన్నారు. అయితే కేసీఆర్ ఈ సమ్మెలో సకల జనులు పాల్గొంటారా అని అన్నారని..అదే పేరు బాగుంటుందని పెట్టామని వివరించారు.

**మిలియన్ మార్చ్..ఎలా వచ్చింది..**

మిలియన్ మార్చ్లు విదేశాల్లో జరిగిన ఉద్యమాల స్ఫూర్తితో నిర్వహించామని ప్రొఫెసర్ కోదండరాం తెలిపారు. అరబ్ స్ప్రింగ్ ఉద్యమాల నుంచి స్ఫూర్తి పొంది మిలియన్ మార్చ్ ను నిర్వహించామన్నారు.

**సాగరహారం..**

అమెరికాలోని వాషింగ్టన్‌లో ఓ ఉద్యమం జరిగిందని..అక్కడ వాళ్లందరూ కూర్చొని టెంట్లు వేసుకుని నిరసన తెలిపినట్లు ప్రొఫెసర్ కోదండరాం చెప్పారు.

# తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియ షురూ..

## సీఎస్‌కు సీఈసీ కీలక ఆదేశం..




హైదరాబాద్: తెలంగాణతో సహా ఐదు రాష్ట్రాల ఎన్నికల ప్రక్రియను కేంద్ర ఎన్నికల సంఘం ప్రారంభించింది. ఈ ఏడాది చివర్లో తెలంగాణ, రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌ఘడ్, మిజోరాం రాష్ట్రాలకు అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ క్రమంలో ఐదు రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులకు శుక్రవారం (జూన్ 2) కేంద్ర ఎన్నికల సంఘం కీలక ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్రంలో ప్రస్తుతం పోస్టులో మూడేళ్లు సర్వీస్ దాటిన ప్రభుత్వ అధికారులను బదిలీ చేయాలని సీఈసీ ఆదేశించింది.

**అధికారుల బదిలీల గురించి..**


కీలక స్థానాల్లో ఉన్న రెవెన్యూ, పోలీసు అధికారులను మూడేళ్లు దాటితే బదిలీ చేయాలని సీఈసీ ఆదేశించింది. అంతేకాకుండా ఈ బదిలీల ప్రక్రియను జూలై 31లోపు పూర్తి చేసి నివేదిక ఇవ్వాలని సూచించింది. క్రిమినల్ కేసులు ఎదుర్కొంటున్న అధికారులను ఎన్నికల విధులకు దూరంగా ఉంచాలని ఆదేశాల్లో పేర్కొంది. ఇన్స్పెక్టర్, సబ్ ఇన్స్పెక్టర్లకు సొంత జిల్లాలో పోస్టింగ్ ఇవ్వొద్దని తెలిపింది. ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులకు స్థానికంగా పోటీ చేస్తోన్న అభ్యర్థులతో బంధుత్వాలు లేవని వారి నుండి డిక్లరేషన్ తీసుకోవాలని సీఈసీ ఆదేశాలు జారీ చేసింది.

## తెలంగాణ భవన్‌లో ఆత్మహత్యాయత్నం చేసిన శేజల్ ఎవరు..?

### ఆమె ఎమ్మెల్యేపై చేస్తున్న ఆరోపణలు ఏంటి..?




బెల్లంపల్లి: బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య వేధిస్తున్నారంటూ కొద్దిరోజులుగా ఢిల్లీలో ఆందోళన చేస్తున్న ఆరిజన్ డెయిరీ ఎండీ శేజల్ ఆత్మహత్యాయత్నం చేసింది. ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో పరుగుల మందు తాగారామె. గమనించిన స్థానికులు శేజల్‌ను ఆసుపత్రికి తరలించారు. దుర్గం చిన్నయ్య తనను మానసికంగా , లైంగికంగా వేధించారని శేజల్ ఆందోళన చేస్తోంది. ఈ క్రమంలోనే ఎమ్మెల్యేపై జాతీయ మానవ హక్కుల కమీషన్, జాతీయ మహిళా కమీషన్‌కు ఫిర్యాదు చేశారు. తెలంగాణ భవన్, జంతర్ మంతర్ దగ్గర ధర్నా కూడా చేశారు. అయితే ఉన్నట్టుండి శేజల్ సూసైడ్ అటెంప్ట్ చేయడం కలకలం రేపింది.దుర్గం చిన్నయ్య అమ్మాయిలను పంపించాలని, కోర్కెలు తీర్చాలని బెదిరిస్తున్నాడని అప్పట్లో శేజల్?ఆరోపించడం సంచలనంగా మారింది. అడిగినంత డబ్బు ఇవ్వలేదని కక్షగట్టి తప్పుడు కేసులు పెట్టించి తమను అరెస్టు చేయించారని ఆరోపించారు. అమ్మాయిలను ట్యాబ్లెట్ అంటూ కోడ్ లాంగ్వేజ్‌లో చేసిన వాట్సాప్ చాటింగ్, స్క్రీన్ షాట్లు, అమ్మాయిల ఫోటోలు రిలీజ్ చేశారు. అలాగే వేధింపులకి సంబంధించి ఆడియోలను కూడా విడుదల చేశారు.శేజల్ ఆరోపణలపై స్పందించిన ఎమ్మెల్యే చిన్నయ్య.. తనకెలాంటి సంబంధం లేదన్నారు. చాలామంది రైతుల దగ్గర్నుంచి లక్షల రూపాయలు వసూలు చేసి శేజల్ అండ్ కోం మోసం చేసిందన్నారు. బాధిత రైతులు తనను సంప్రదించడంతో నిర్వాహకుల వ్యవహారాన్ని పోలీసుల దృష్టికి మాత్రమే తీసుకెళ్లానని వివరణ ఇచ్చారు. అయితే ఢిల్లీలో ఆల్ ఆఫ్ సడెన్‌గా శేజల్ ఆత్మహత్యాయత్నం చేయడం ఈ ఎపిసోడ్ మరో టర్న్ తీసుకుంది. ఘటనపై ఢిల్లీ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. పురుగుల మందు డబ్బాను స్వాధీనం చేసుకున్నారు. మరోవైపు పురుగుల మందు తాగిన ప్రాంతాన్ని ఫోరెన్సిక్ నిపుణులు పరిశీలించారు. ప్రస్తుతం ఆర్ఎంఎల్ ఆస్పత్రిలో శేజల్‌కి చికిత్స కొనసాగుతోంది.



# జిల్లాలో ఘనంగా దశాబ్ది ఉత్సవాలు ప్రారంభం

## విలేకరులకు ఇండ్లు , ఇండ్ల స్థలాలపై ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నారు

## దశాబ్ది ఉత్సవాల వేడుకలో ప్రభుత్వ విప్ బాల్క సుమన్..





మంచిర్యాల బ్యూరో, జూన్ 01, ప్రజాపాలన: జర్నలిస్టుల కు ఇండ్లు , ఇండ్ల స్థలాలు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ప్రభుత్వ విప్, చెన్నూరు శాసన సభ్యులు బాల్క సుమన్ పేర్కొన్నారు. త్వరలో మంచిర్యాల జిల్లా లోని 16 మండలాల్లో 7 మున్సిపాలిటీ లలో పనిచేస్తున్న అర్హులైన జర్నలిస్టుల అందరికీ ఇండ్ల స్థలాలు కేటాయించి , ఇంళ్ళ నిర్మాణం కోసం గృహలక్ష్మి పథకం కింద 3 లక్షలు ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. తెలంగాణలో రాష్ట్రావతరణ దశాబ్ది ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో 21 రోజుల పాటు ఈ వేడుకలు జరగనున్న నేపథ్యంలో శుక్రవారం మంచిర్యాల జిల్లా లో దశాబ్ది ఉత్సవాలు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఏర్పాటు చేసిన వేడుకలకు ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ చెన్నూరు శాసన సభ్యులు బాల్క సుమన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్ పర్సన్ నల్లాల భాగ్య లక్ష్మి , స్థానిక ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్, జిల్లా కలెక్టర్ బదావ్ సంతోష్ లతో కలిసి అమరవీరులకు నివాళులర్పించారు. తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం కలెక్టర్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన వేడుకలలో పాల్గొని పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించారు, ఈ సందర్భంగా ఆయన ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల శుభ సందర్భంలో జిల్లాలోని ప్రజలందరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు. అన్నిరంగాల్లో తెలంగాణ అభివృద్ధి చెందుతోందన్నారు. సంక్షేమంలో రాష్ట్రం స్వర్ణయుగాన్ని ఆవిష్కరించిందని, తెలంగాణ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. జిల్లాలో గత తొమ్మిది సంవత్సరాలుగా చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు తీరును వివరించారు. 2014లో అధికారంలోకి వచ్చిన నాటి నుంచి భారాస ప్రభుత్వం అమరుల ఆశయాలు, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి రంగంలోనూ యావద్దేశం నివ్వెరపోయేలా ఫలితాలను సాధిస్తూ ప్రగతిపథంలో పరుగులు పెడుతున్న తెలంగాణ.. నేడు పదో వసంతంలోకి అడుగుపెట్టడం ఓ మైలురాయి అని అన్నాడు. కలలో కూడా ఎవరూ ఊహించని విధంగా పథకాలను తీసుకొచ్చాం. రాష్ట్ర పథకాల పట్ల దేశమంతటా ఆదరణ కనిపిస్తోంది. సంక్షేమంలో రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణ యుగాన్ని ఆవిష్కరించిందని ప్రభుత్వ విప్ పేర్కొన్నారు.

**అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు**

దశాబ్ది వేడుకల లో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. అమరవీరుల ను స్మరించుకుంటూ, తెలంగాణ రాష్ట్రం ఆవస్యకథపై చిన్నారులు నృత్య ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు , స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం అంతర్జాలం వెబ్ సైట్ పనిచేయక పోవడంతో పలువురు పిజి విద్యార్థులు అసహనం

హైదరాబాద్ 2 జూన్ ప్రజాపాలన: డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం అంతర్జాలం వెబ్ సైట్ పనిచేయక పోవడంతో పలువురు పిజి విద్యార్థులు అసహనానికి గురయ్యారు. అంబేడ్కర్ విశ్వవిద్యాలయం పిజి పరీక్షల నమోదు మరియు పరీక్ష రుసుం చెల్లింపులు ఆన్లైన్ లో చేసుకోవడానికి చివరి తేదీ జూన్ 2 అని పరీక్షల విభాగం గతంలో ప్రకటించారు. అయితే గత కొన్ని రోజులు గా www.braou.in/braouonline.inఅనే అంబేడ్కర్ విశ్వవిద్యాలయం అంతర్జాలం సరిగా పనిచేయడం లేదు. పిజి విద్యార్థులు ఆన్లైన్ లో పరీక్ష నమోదు మరియు పరీక్ష రుసుం చెల్లింపులు చేసుకోవడంలో గత కొన్ని రోజులుగా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. సాంకేతిక కారణాల మూలంగా అంబేడ్కర్ యూనివర్సిటీ వెబ్సైట్ పనిచేయడం లేదని పరీక్ష నమోదు చివరి తేది రెండు రోజులు పొడిగిస్తూ న్నట్లు జూన్ 1 వ తేది మధ్యాహ్నం సమాచారం వెబ్సైట్ లో పొందు పరిచారు. వెబ్సైట్ పనిచేయక పోవడంతో చాలా మంది పిజి విద్యార్థులు పరీక్ష కోసం నమోదు చేసుకోలేక పోయారు.పిజి పరీక్ష నమోదు మరియు రుసుం చెల్లింపుల చివరి తేదీని వారం రోజులు పొడగించ వలసినదిగా విద్యార్థులు మరియు తల్లిదండ్రులు కోరుతున్నారు. ఈ విషయంలో అంబేడ్కర్ యూనివర్సిటీ సంబంధిత అధికారులు స్పందించి విద్యార్థుల కోరిక మేరకు గడువు కాలం పొడిగించాలని డిమాండ్ చేశారు.

## విలేకరులకు ఇండ్లు, ఇండ్ల స్థలాల ప్రకటనపై టిడబ్ల్యూజేఎప్ హర్షం



మంచిర్యాల , జూన్ 02, ప్రజాపాలన: అర్హులైన విలేకరుల అందరికీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇండ్లు , ఇండ్ల స్థలాలు ఇవ్వాలని నిర్ణయించడం జరిగిందని , ఇండ్లు నిర్మించుకోవడానికి గృహలక్ష్మి పథకం కింద 3 లక్షలు ఇవ్వనున్నట్లు ప్రభుత్వ విప్, చెన్నూరు శాసన సభ్యులు బాల్క సుమన్ తెలుపడం పట్ల టిడబ్ల్యూజేఎప్ మంచిర్యాల జిల్లా కార్యదర్శి గోపతి సత్తయ్య హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో టిడబ్ల్యూఎప్ కేంద్ర కమిటీ సభ్యులు కామెర వెంకట స్వామి తో కలిసి విలేఖరలతో మాట్లాడారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్రం దశాబ్ది వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన విప్ రాష్టా ప్రగతి నివేదిక ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బాల్క సుమన్ జిల్లా విలేకరులకు సుభవార్త తెలిపారని ఆయన అన్నారు. విలేకరుల ఇండ్ల స్థలాలు, ఇండ్ల సమస్యల పరిష్కారం కోసం ఎప్రిల్ 28 న విప్ బాల్క సుమన్ కు , రాష్ట్ర మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి కలిసి కి కలిసి వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. వీలైనంత తోందరగా జిల్లాలోని అర్హులైన విలేకరుల అందరికీ ఈ మాసంలో నే ఇండ్లు, ఇండ్ల స్థలం కేటాయించేలా చర్యలు తీసుకోవాలని విప్ ను కోరారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ కు ధన్యవాదాలు తెలిపారు.

## తెలంగాణ అమరుల త్యాగం మరువలేనిది



మంచిర్యాల టౌన్, జూన్ 02, ప్రజాపాలన: తెలంగాణ అమరుల త్యాగం మరువలేనిదని తెలంగాణ రాష్ట్రం సాధించుకొని 10 సంవత్సరాల సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఆవిర్భావ వేడుకలు ఘనంగా జరుపుకుంటున్న సందర్భంగా మంచిర్యాల జిల్లా కేంద్రంలోని సి పి ఐ పార్టీ కార్యాలయం లో జాతీయ జెండాను సి పి ఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో ఆత్మ బలిదానం చేసుకున్న అమరుల త్యాగం మరువలేనిదని వారికి తెలంగాణ అభివృద్ధి సూచికే ఘనమైన నివాళి అని ఉద్యమ సమయంలో కేసీఆర్ ఇచ్చిన హామీలు అమలు చేయాలని దళితులకు మూడెకరాల భూమి ప్రతి ఎకరాకు సాగునీరు నిరుద్యోగ సమస్య రూపుమాపడం లలో ముఖ్యమంత్రి మరింత చరువ చూపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సి పి ఐ పట్టణ కార్యదర్శి ఖలిందర్ ఆలి ఖాన్ మేకల దాసు జోగుల మల్లయ్య లింగం రవి రాజేశ్వరరావు దేవి పొచన్న లక్ష్మణ్ సాంబన్న తదితరులు.

## రాష్ట్ర అవతరణ దినోత్సవం



తాండూర్ ప్రజా పాలన ప్రతినిధి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని జూన్ రెండవ తేదీ తాండూర్ శాసనసభ్యులు పైలెట్ రోహిత్ రెడ్డి ఎగరవేశారు. సందర్భంగా కెసిఆర్ పోరాటం వల్ల తెలంగాణ వచ్చిందని తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుందని అనేక ప్రజాకర్షణ పథకాలతో రాష్ట్రంలో ప్రజలు సుఖంగా ఉన్నారని ఆయన అన్నారు .ఈ కార్యక్రమంలో జిల్లా రాజు గౌడ్ తదితరులు నియోజకవర్గం లోని బషీరాబాద్ ,యాలాల నెలల్లో గాన అవతరణ దినోత్సవం వేడుకలు వైభవంగా జరిగాయి కారులో నాయకులు కలిసి వేడుకలను వైభవంగా జరుపుకున్నారు.

## ఐదు హామీలను నెరవేర్చే ప్రయత్నంలో సిద్ధరామయ్య ప్రభుత్వం



బెంగళూరు : ఎన్నికల సందర్భంగా ప్రజలకిచ్చిన ఐదు హామీలను కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వం అమల్లోకి తేనుంది. ఎన్నికల హామీలపై శుక్రవారం కేబినెట్ సమావేశం జరిగింది. ఈ నమాశంలో కేబినెట్ మంత్రులతో ఐదు హామీల అమలుపై చర్చించినట్లు సిఎం సిద్ధరామయ్య తెలిపారు. ఈ హామీలన్నీ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం నుంచే అమలు చేయనున్నట్లు కర్ణాటక సిఎం వెల్లడించారు. ఇక ఈ సందర్భంగా డిప్యూటీ సిఎం డికె శివకుమార్ కూడా ఎన్నికల హామీలకు సంబంధించిన కార్డులపై సంతకం చేశామని అన్నారు.కాగా, ఉచిత విద్యుత్ పథకం (గృహ జ్యోతి) ఈ ఏడాది నుంచే అమల్లోకి రానుంది. 200 యూనిట్ల కంటే తక్కువ ఉంటే గృహ వినియోగదారులు బిల్లు కట్టాల్సిన పనిలేదు. గృహ జ్యోతి పథకం కింద 200 కంటే తక్కువ యూనిట్లు ఉంటే దాన్ని ప్రభుత్వమే భరిస్తుంది. ఈ పథకం ఈ ఏడాది నుంచే అమల్లోకి రానున్నట్లు సిఎం సిద్ధరామయ్య ప్రకటించారు. ఇక ప్రతి కుటుంబంలోని మహిళా పెద్దలకు నెలకు రూ. 2000 చెల్లించనున్నట్లు కాంగ్రెస్ ఎన్నికల్లో హామీ ఇచ్చింది. అయితే బ్యాంకు ఖాతాలను ఆధార్‌తో అనుసంధానం చేయాల్సి రావడం, ఆధార్ లింక్ చేయడంలో సాంకేతిక సమస్యల కారణంగా ప్రతి ఇంట్లో మహిళా పెద్ద ఎవరనేది ప్రభుత్వం నిర్ధారించేందుకు వెరిఫికేషన్ ప్రక్రియ చేపట్టింది. ఈ ప్రక్రియ జూన్ 15 నుండి జులై 15 వరకు జరుగుతుంది. ఈ పథకం కింద మహిళలకు అందించే డబ్బును ఆగస్టు 15 లోగా చెల్లించనున్నట్లు సిద్ధరామయ్య వెల్లడించారు. ఈ పథకం కేవలం దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నవారికే కాదు (బిపిఎల్) అందరికీ వర్తిస్తుంది. ఇప్పటికే పెన్షన్ పొందుతున్న ఇంటి మహిళలు కూడా ఈ పథకానికి అర్హులు.అన్నభాగ్య పథకం కింద బిపిఎల్ కుటుంబంలోని ప్రతి సభ్యునికి పది కిలోల బియ్యం అందజేయనున్నట్లు కాంగ్రెస్ హామీ ఇచ్చింది.

## బంగారు తెలంగాణ కాదు..

## బంగారు కుటుంబం సాకారమైంది..

### బీఆర్ఎస్‌పై కిషన్ రెడ్డి ఫైర్



హైదరాబాద్: 9 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో బంగారు తెలంగాణ సాకారం కాలేదని బంగారం కుటుంబం సాకారమైందని విమర్శించారు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి. ఈ 9 ఏళ్లలో రెండు రాష్ట్రాల్లో జరిగిన అభివృద్ధిపై టీవీ 9తో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రత్యేకంగా మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'బడ్జెట్‌లో పెరుగుదల అనేది కేవలం తెలంగాణకే పరిమితంకాలేదు. దేశవ్యాప్తంగా వచ్చిన మార్పు. ఆంధ్రప్రదేశ్ మొదలు కేంద్ర బడ్జెట్ వరకు ఎక్కడ చూసినా ఇది స్పష్టంగా కనిపిస్తోంది. ప్రస్తుతం భారత జీడీపీ 7పై ఉంది. ద్రవ్యోల్బణం విషయంలో అమెరికా, యూకే, జర్మనీ కంటే మనమే తక్కువలో ఉన్నా'మన్నారు. 'బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు వచ్చిన తర్వాత కేంద్ర ప్రభుత్వం నుంచి తెలంగాణకు వచ్చిన సాయంపై చర్చకు సిద్ధమా.? ఏ సెక్టార్ విషయంలో చూసుకున్నా కేంద్ర నుంచి తెలంగాణకు భారీగా నిధులు వచ్చాయి. దేశంలోని అన్ని రాష్ట్రాల్లో పెట్టుబడులు వస్తున్నాయి. పెట్టుబడులకు ఒకప్పుడు చైనా డెస్టినేషన్‌గా ఉండేది, కానీ ఇప్పుడు భారత్ మారింది. హైటెక్ సిటీలో బీఆర్ఎస్ మాఫియా పాలన నడుస్తోంది. ఫ్లెక్సీల విషయంలో కూడా బీఆర్ఎస్ నాయకులు వాటా అడుగుతున్నారు' అంటూ ఓ రేంజ్‌లో విమర్శించారు.

## మనకొండూరు నియోజకవర్గంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం



శంకరపట్నం జూన్ 02 ప్రజాపాలన రిపోర్టర్: తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం మానకొండూరు నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఘనంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. తిమ్మాపూర్ మండలంలో ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ జెండాని ఎగరవేసి నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. శంకరపట్నం మండల ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ ఉమ్మెంతల సరోజన, ఎమ్మార్వో కార్యాలయంలో తహశీల్దార్ గూడూరి శ్రీనివాసరావులు జెండాను ఎగరవేసి వందనం సమర్పించారు. మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గంట మహిపాల్, బిజెపి పార్టీ అధ్యక్షుడు ఏనుగుల అనిల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపగాని బసవయ్య గౌడ్ లో జాతీయ జెండాని ఎగరవేసి జండా వందనం చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



మంచిర్యాల టౌన్, జూన్ 02, ప్రజాపాలన: ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్సీ ప్రేమ్ సాగర్ రావు నివాస ప్రాంగణంలో డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ జాతీయ జెండాను ఎగుర వేశారు. అనంతరం తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సోనియాగాంధీ వల్లనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం పురుడుపోసుకుందని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో అనేకమంది ఆత్మబలిదానాలు చేసుకోవడం సోనియా గాంధీని కలిచి వేసిందని ఆంధ్ర పాలకులు వ్యతిరేకించినప్పటికీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించి తెలంగాణ ప్రజల చిరకాల స్వప్నాన్ని నెరవేర్చారని ప్రశంసించారు. ఆత్మబలిదానాలు పోరాటాలు చేసి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం టిఆర్ఎస్ చేతిలో విలవిలలాడుతోంది అని ఆరోపించారు. నీళ్లు నియామకాలు నిధులు పేరుతో సాగిన ఉద్యమం ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో వాటి ఊసేత్తడం లేదని వారు విమర్శించారు. కెసిఆర్ పాలనపై ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత ఉందని వారు గుర్తు చేశారు . రాబోయే రోజుల్లో టిఆర్ఎస్ పార్టీ భూస్థాపితమై కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో కేంద్రంలో అధికారంలోకి రావడం తథ్యమని వారు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులపై వివక్ష ఎందుకు..?

**(ఐజేయూ) జిల్లా అధ్యక్షులు అబ్దుల్ రహమాన్ అమరవీరుల స్తూపం వద్ద నల్ల బ్యాడ్జీలతో నిరసన**




ఆసిఫాబాద్ జిల్లా జూన్ 2 (ప్రజాపాలన,ప్రతినిధి) : జిల్లాలోని జర్నలిస్టులపై ఇంత వివక్ష ఎందుకని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు సంఘం (టీయూడబ్ల్యూజే –ఐజేయూ) జిల్లా అధ్యక్షులు అబ్దుల్ రహమాన్ మండిపడ్డారు. శుక్రవారం తెలంగాణ అమరుల వీరుల స్తూపం వద్ద నివాళులు అర్పించి, నల్ల బ్యాడ్జీలు ధరించి జర్నలిస్టులు నిరసన చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వరాష్ట్ర సాధనలో జర్నలిస్టుల పాత్ర ప్రత్యక్షంగా పరోక్షంగా కీలకంగా ఉండేదని కానీ స్వరాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం కాకపోవడం చాలా బాధాకరమన్నారు. జర్నలిస్టుల చిరకాల స్వప్నమైన ఇండ్ల స్థలాలు, ఇండ్ల మంజూరు రాష్ట్రంలోని కొన్ని జిల్లాలకే ప్రభుత్వం మంజూరు చేసింది కానీ అన్ని జిల్లాల జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వకపోవడం ఏమిటి అని ప్రశ్నించారు. జర్నలిస్టుల న్యాయమైన సమస్యలు వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అమరవీరుల స్ఫూర్తితో హక్కుల సాధనకై పోరాడుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు రావుల శంకర్,(ఐజేయు) జిల్లా కోశాధికారి అడప సతీష్, జిల్లా ఉపాధ్యక్షుడు కృష్ణంరాజు , ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు బిక్కజి, ఆర్గనైజింగ్ సెక్రటరీ దేవునురి రమేష్ ,జిల్లా కార్యవర్గ సభ్యులు వారణాసి శ్రీనివాస్, రాందాస్, సురేష్ చారి, తారు, శ్రీధర్, రాధాకృష్ణ చారి, రాజ్ కుమార్, మిలిన్ కుమార్, వల్లూరి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 4న పోలీస్ శాఖ ఆధ్వర్యంలో, సురక్ష దివస్ కార్యక్రమం

**జిల్లా ఎస్పీ కే సురేష్ కుమార్**



ఆసిఫాబాద్ జిల్లా జూన్ 2 (ప్రజాపాలన,ప్రతినిధి) : రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రేపు 4న పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సురక్ష దివస్ నిర్వహించబడుతుందని జిల్లా ఎస్పీ కే సురేష్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 4వ తేదీన ఆదివారం ఉదయం 9 గంటలకు జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ప్రజల సందర్శనార్థం జిల్లా కలెక్టర్, ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రారంభించబడుతుందన్నారు. ఇట్టి స్టాల్స్ లలో పోలీస్ విధులకు సంబంధించి సైబర్ క్రైమ్, షీ టీం, ఫింగర్ ప్రింట్ విభాగం, డాగ్ స్క్వాడ్, పోలీస్ లు సాధించిన ప్రగతి గురించి ఎల్,ఈ,డి, తెరపై వీడియో ప్రదర్శన ఉంటాయని తెలిపారు. అనంతరం జిల్లాలో సమాజ సేవ చేసిన కొంతమంది పౌరులకు10 వ తరగతి పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు ధైర్య సాహసాలు ప్రదర్శించిన పోలీస్ సిబ్బందిని, అభినందించి సన్మానించనున్నట్లు పేర్కొన్నారు. సాయంత్రం 6 గంటల నుండి సాంస్కృతిక కార్యక్రమాలు, అతిథుల ఉపన్యాసాలు ఉంటాయన్నారు.

## కేబుల్ బ్రిడ్జి ప్రారంభానికి ముహూర్తం ఖరారు.. 17న కేటీఆర్ చేతుల మీదుగా..



కరీంనగర్–సదాశివపల్లి మధ్య ఉన్న వరంగల్ రూట్‌లో 194 కోట్ల రూపాయలతో తీగల వంతెన నిర్మాణాన్ని చేపట్టారు. కరీంనగర్ ఎల్ఎండీ వద్ద కొనసాగుతున్న ఈ అద్భుత నిర్మాణం తుదిమెరుగులు దిద్దుకుంటోంది. కాగా, మంత్రి గంగుల కమలాకర్ శుక్రవారం మంత్రి కేటీఆర్‌ను కలసి ఈ నెల 17వ తేదీన ఈ కేబుల్ బ్రిడ్జి ప్రారంభానికి రావలసిందిగా ఆహ్వానించారు. దీంతో కేటీఆర్ ఒకే చెప్పడంతో ఓపెనింగ్‌కు ముహూర్తం ఖరారు అయ్యింది. ఈ క్రమంలో ఈ బ్రిడ్జిని 17న కెటిఆర్ జాతికి అంకితం చేయనున్నారు. పర్యాటకులకు తియ్యని అనుభూతిని పంచి మనస్సులను దోచుకునేందుకు కరీంనగర్ కేబుల్ బ్రిడ్జి సిద్ధమవుతోంది. ఉద్యమాల ఖిల్లా కరీంనగర్ జిల్లాకు తలమానికంగా నిలిచి పర్యాటక శోభను పంచనుంది. ఇలాంటి కేబుల్ బ్రిడ్జీ హౌరా, ముంబైలలో రెండు ఉండగా దక్షిణ భారతంలోనే తొలిసారి దేశంలో 3వ కేబుల్ బ్రిడ్జీ కరీంనగర్‌లో నిర్మాణమవుతోంది. అత్యంత ఆధునికంగా సుందరంగా నిర్మాణమవుతున్న ఈ కేబుల్ బ్రిడ్జీ.. ప్రస్తుతం కరీంనగర్–వరంగల్ మధ్య ఉన్న72 కిలోమీటర్ల దూరంలో 7కిలోమీటర్ల దూరాన్ని తగ్గించనుంది.

## బీజేపీ గుజరాత్ లో ఒరగబెట్టిందేమీ లేదు.. జగదీష్ రెడ్డి

డబుల్ ఇంజిన్ సర్కార్లు అంటూ గొప్పలు చెప్పుకుంటున్న బీజేపీ గుజరాత్ లో ఒరగబెట్టింది ఏమి లేదని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి దుయ్యబట్టారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో మంత్రి మీడియా తో మాట్లాడారు. తెలంగాణలో ఉనికి కోసమే బీజేపీ పడరానిపాట్లు పడుతుందని విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి ఎద్దేవాచేశారు. తెలంగాణ గురించి మాట్లాడే నైతికత కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కి లేదని తేల్చిచెప్పారు. అంతగా ప్రేమ ఉంటే ఇక్కడి అవసరాలకు అనుగుణంగా నిధులు తెచ్చి మాట్లాడితే విశ్వసనీయత పెరుగుతుందన్నారు. ఉద్యోగాల కల్పన పై చర్చకు సిద్ధంగా ఉన్నామన్నారు. తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధి, ప్రధాని నరేంద్ర మోదీ సొంతరాష్ట్రం గుజరాత్‌లో 25 సంవత్సరాలుగా బీజేపీ ఎలుబడిలో జరిగిన అభివృద్ధిపై చర్చకు సిద్ధమా అన్ని విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి సవాల్ విసిరారు. సరైన ప్రత్యామ్నాయం లేకనే కర్ణాటకలో కాంగ్రెస్ గెలిచిందన్నారు. కాంగ్రెస్, బీజేపీ లకు ప్రత్యామ్నాయం ఉన్న చోట కాంగ్రెస్, బీజేపీయేతరులే విజయం సాగిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. బీజేపీ ప్రభుత్వం అప్పులు తెచ్చి అదానీ, అంబానీ లకు పంచిపెడుతుంటే తెలంగాణలో ప్రజల అభివృద్ధికి, సంక్షేమానికి ఖర్చు పెడుతున్నామన్నారు.

## మంత్రి హామీతో ఐ కె పి వీవోఏ సమ్మె తాత్కాలిక విరమణ



మంచిర్యాల టౌన్, జూన్ 02, ప్రజాపాలన: మంత్రి హామీతో ఐ కె పి వీవోఏ సమ్మె తాత్కాలిక విరమణ తెలంగాణ ఐకెపి వీవోఏ ఉద్యోగుల సంఘం సి ఐ టి యు ఆధ్వర్యంలో శుక్రవారం రోజున సమ్మె విరమణ పత్రాన్ని స్థానిక జిల్లా డి ఆర్ డి ఎ ఎ పి డి శ్రీనివాస్ కు అందజేశారు. ఈ సందర్భంగా ఐకేపీ వీవోఏ జిల్లా గౌరవ అధ్యక్షులు దుంపల రంజిత్ కుమార్ మాట్లాడుతూ ఐకేపీ వీవోఏ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని గత 44 రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మె చేస్తు గత నెల 30 వ తేదీన తెలంగాణ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ఎర్రవెల్లి దయాకర్ రావు కు ఐకేపీ వీవోఏ సీఐటీయు రాష్ట్ర కమిటీ పలు సమస్యలపై వినతిపత్రం ఇవ్వడం జరిగిందని దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించి సమయం ఇవ్వండి అని అన్నారు మంత్రి హామీ మేరకు సమ్మెను తాత్కాలీకంగా విరమణ చేస్తున్నాం అని అన్నారు.ఐకేపీ వీవోఏ పోరాటానికి సహకరించిన ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు, ప్రజా సంఘాలకు సిపిఎం రాష్ట్ర కమిటీకి గ్రామ మహిళా సంఘాలకు ధన్యవాదములు తెలిపారు.ప్రభుత్వం వెంటనే స్పందించి పలు సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కుంటల కుమార్ దుర్గం రాములు ఐకేపీ వీవోఏ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పొట్ట పోషం జిల్లా కోశాధికారి తుకారం దాసు జిల్లా సలహాదారులు అలీమ్ రజిత అనూష సురేష్ ధర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన కోల్ ఇండియా షేర్ల అమ్మకం.. ఇన్వెస్టర్ల నుంచి భారీ స్పందన



కోల్ ఇండియాలో 3 శాతం వాటాలను విక్రయించేందుకు ప్రభుత్వం నిర్ణయించి షేర్లను మార్కెట్లో విక్రయానికి పెట్టింది. రిటైల్, సంస్థాగత మదుపరులు వీటిని మొదటిరోజే కొనుగోలు చేశారు. షేర్ల అమ్మకం ద్వారా ప్రభుత్వానికి 4 వేల కోట్లు సమకూరనున్నాయి. మంచి స్పందన రావడంతో ఓవర్ సబ్‌స్క్రైబ్ అయ్యాయి. రెండు రోజుల ఆఫర్ ఫర్ సేల్‌లో 18.48 కోట్ల షేర్లు విక్రయించారు. ఇది కోల్ ఇండియాలో 3 శాతం వాటాలకు సమానం. షేరుకు ఒక్కోదానికి 225 రూపాయలుగా ఆఫర్ ధర నిర్ణయించారు. సంస్థాగత ఇన్వెస్టర్లు 28.76 కోట్ల షేర్లు బిడ్డింగ్ వేశారు.రిటైల్ ఇన్వెస్టర్లు 2.58 కోట్ల షేర్లకు బిడ్డింగ్ వేశారు. కోల్ ఇండియాలో ప్రభుత్వానికి 66.13 శాతం వాటా ఉంది. మిగిలింది పబ్లిక్ షేర్ హోల్డింగ్ ఉంది. కేంద్రంలోని ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను వరనసగా అమ్మకానికి పెడుతోంది. కొన్ని సంస్థల్లో వాటాలను విక్రయిస్తుంటే, మరికొన్ని సంస్థలను పూర్తిగా విక్రయిస్తోంది. ఈ ఆర్థిక సంవత్సరంలో పెట్టుబడులను ఉపసంహరించడం ద్వారా 51వేల కోట్లు సమీకరించాలన్న ప్రభుత్త టార్గెట్ పూర్తి చేసేందుకు కోల్ ఇండియా షేర్ల అమ్మకం కూడా కల్సిరానుంది. ప్రభుత్వ రంగ సంస్థలను ఇలా తెగనమ్మడంపై ఎన్ని విమర్శలు వస్తున్నా కేంద్రం మాత్రం వెనక్కి తగ్గడంలేదు.

## జేఏసీ చైర్మన్ జి.చెన్నయ్య ఆధ్వర్యంలో సమావేశం




హైదరాబాద్ 2 జూన్ ప్రజాపాలన : చింతల్ బస్తీ లోని మాలల ఐక్యవేదిక కార్యాలయం లో మాల సంఘాల జేఏసీ చైర్మన్ జి .చెన్నయ్య ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో మాలల అభివృద్ధి తదితర అంశాలు మరియు భవిష్యత్ కార్యాచరణ గురించి చర్చించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం లో మాలల జేఏసీ వర్కింగ్ చైర్మన్లు బూర్గుల వెంకటేశ్వర్లు, గోపోజు రమేష్, గద్ద శ్రీనివాస్, మంచాల లింగస్వామి, పేరోజీ మహేశ్వర్, మరియు మన్నే శ్రీధర్ రావు,గాజుల నాగరాజు, బంగి ఆనంద్ రావు,,మేక వెంకన్న,న్యాయవాది సత్యనారాయణ, రఘురాం,ఆవుల సుధీర్,అంజలి,మన్నే రంగ,గోకుల కళ్యాణ్, కదరాం వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆందోల్ పంచాయతీ రాజ్ డివిజన్ కార్యాలయంలో జాతీయ పతాక ఆవిష్కరణ




హైదరాబాద్ 2 జూన్ ప్రజాపాలన: తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా పలు ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసి నేటికి 9 సంవత్సరాలు కాలం పూర్తి చేసి పదవ సంవత్సరం లో అడుగుపెట్టిన సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. సంగారెడ్డి జిల్లా లోని అన్ని కార్యాలయాలు విద్యుత్ దీపాలతో మామిడి తోరణాలతో అలంకరించారు. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవ వేడుకలు ఈ నెల అంటే జూన్ 2 నుండి 22వ తేదీ వరకు అన్ని శాఖల పరిధిలో రోజు వారీగా కార్యక్రమాలు జరుగుతున్నాయని చెప్పారు.ఆందోల్ పంచాయతీ రాజ్ డివిజన్ కార్యాలయంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అంజయ్య తాల్క జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఆందోల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద అధ్యక్షుడు బాలయ్య జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. గ్రామీణ నీటి సరఫరా డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయంలో డిఇ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. వివిధ స్థాయి అధికారులు ఉద్యోగస్తులు ప్రజా ప్రతినిధులు మరియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా పలు ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ పతాకం ఆవిష్కరణ



జనగాం జిల్లా 2 జూన్ ప్రజాపాలన: తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా పలు ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసి నేటికి 9 సంవత్సరాలు కాలం పూర్తి చేసి పదవ సంవత్సరం లో అడుగుపెట్టిన సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. జనగాం జిల్లా లోని అన్ని కార్యాలయాలు విద్యుత్ దీపాలతో మామిడి తోరణాలతో అలంకరించారు. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవ వేడుకలు ఈ నెల అంటే జూన్ 2 నుండి 22వ తేదీ వరకు అన్ని శాఖల పరిధిలో రోజు వారీగా కార్యక్రమాలు జరుగుతున్నాయని చెప్పారు. నర్మెట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో డాక్టర్ కిషోర్ తాల్క జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. నర్మెట మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద యపిపి గోవర్ధన్ నాయక్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. వివిధ స్థాయి అధికారులు ఉద్యోగస్తులు ప్రజా ప్రతినిధులు మరియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

## సంపాదకీయం

శనివారం 03, జూన్ 2023

# బంగారు కాంతులీనుతున్న తెలంగాణ

అరవై ఏళ్లపాటు నిత్య కరువుల బారిన పడుతూ, లక్షలాది ఎకరాలు సాగునీటికి నోచుకోకుండా ఎండిపోయిన చరిత్ర తెలంగాణది. కానీ సీమాంధ్ర నుంచి విడిపోయిన పదేళ్లలోపే దేశానికి అన్నం పెట్టే అన్నపూర్ణ అవడం కంటే మించిన అద్భుతం ఏముంది? స్వరాష్ట్రంగా విడిపోతే కరెంటు లేక దిక్కులేని చావు తప్పదని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చివరి ముఖ్యమంత్రి పెట్టిన శాపనార్థాలనూ తట్టుకుంది తెలంగాణ. అసలు మీకు సేద్యం చేయడం తెలుసా అంటూ వెక్కిరించిన నోళ్లను మీ సేద్యం ఏపాటిది అంటూ ధిక్కరించి నిలబడిన చరిత్ర తెలంగాణది. సమర్థవంతమైన నాయకత్వం ఉంటే బీళ్ల సీమను బంగారు సీమగా, జలసీమగా మార్చవచ్చని యావద్దేశం ముందు నిరూపించి నిలబడిన ఆత్మగౌరవ చరిత్ర తెలంగాణది. తెలంగాణ మట్టి నుంచి ప్రభవించిన ఒక నాయకుడి సంకల్పం, అకుంఠిత దీక్షే ఈ అద్భుతానికి కారణం. దశాబ్దాల సీమాంధ్రుల పాలనలో ఎక్కడ చూసినా నెర్రెలు - మట్టి నిండిన ఒర్రెలు. సాగు మొత్తం ఆగమయ్యిందే అని దిగాలు పడ్డ తెలంగాణ ఇప్పుడు దేశం ముందు సగర్వంగా లేచి నిలబడింది. కరోనా మహమ్మారి కష్టకాలంలోనూ రైతులనుంచి వరిధాన్యం సేకరణలో అతి కొద్దికాలంలో దేశంలోనే రెండో స్థానంలో నిలిచిన అరుదైన రాష్ట్రం తెలంగాణ. వాతావరణం కలిసివస్తే ఈ సీజన్‌లోనే వరి సేకరణలో దేశంలోనే ప్రథమ స్థానం తెలంగాణకే దక్కుతుందని అంచనాలు వెలువడుతున్నాయి. ఇంత స్వల్ప కాలంలో ఇంత ప్రగతిని సాధించిన రాష్ట్రం లేదని యావద్దేశం చేత కితాబులందుకుంటున్న రాష్ట్రం మనది. తెలంగాణ వస్తే కరెంటు తీగలమీద బట్టలు ఎండేసుకోవాలని శాపనార్థాలు పెట్టి, హేళన చేసినోళ్ల నోళ్లు మూతపడేలా ఇప్పుడు తెలంగాణలో తలసరి వినియోగం దేశంలోనే ప్రథమస్థానంలో నిలిచింది. తెలంగాణ వ్యవసాయాన్ని దెబ్బతీస్తున్న విద్యుత్ రంగాన్ని ప్రభుత్వం సవాల్‌గా తీసుకున్నది. ఉత్పత్తిని పెంచింది. తక్షణ అవసరాల కోసం పక్క రాష్ట్రాలనుంచి కొనుగోలు చేసింది. అందుకే నిర్భయంగా 24 గంటల ఉచిత కరెంటు అందిస్తానని సీఎం కేసీఆర్ ప్రకటించారు. అప్పటిదాక 6 గంటల కరెంటు ఇవ్వడానికి నానా తంటాలు పడ్డ పార్టీల నేతలకు కేసీఆర్ ప్రకటన అసాధ్యమనిపించింది. సరిగ్గా ఏడాదిలో 24 గంటల ఉచిత కరెంటును సరఫరా చేసి చూపించారు కేసీఆర్. ఈ విజయమే... బోర్లలో, బాయిల్లో, కాలువల్లో నీళ్లున్నా కరెంటు లేక పారించుకోలేకపోయిన అనేకమంది రైతులను పొలంబాట పట్టించింది. అప్పటిదాక పడావు పడ్డ భూములన్నింటిలోనూ తిరిగి పచ్చదనం పరిచింది. ఉమ్మడి ఏపీ నుంచి వేరుపడేనాటికి తెలంగాణలో 7,778 మెగావాట్లున్న స్థాపిత విద్యుత్తును 16,570 మెగావాట్లకు చేర్చారు. కేవలం ఏడేండ్లలో 8,792 మెగావాట్ల విద్యుత్ సరఫరాను వృద్ధిలోకి తెచ్చారు. తరుణ తెలంగాణ ప్రౌఢ తెలంగాణగా అడుగులేస్తోందనటానికి ఇంతకు మించిన ఉదాహరణ ఏముంటుంది? 2014 నాటికి తెలంగాణలో సాగు యోగ్యమైన కోటి 40 లక్షల ఎకరాల భూమిలో సగానికి కొంచెం అటూ ఇటుగా రైతులు సాగుచేసేవారు. కానీ ఏడేళ్లలోపే 2 కోట్ల 5 లక్షల ఎకరాలకు సాగు విస్తీర్ణం పెరిగింది. అంటే 50 శాతానికి పైగా వృద్ధి చెందింది. వ్యవసాయ రంగం ఏటా 14.5 శాతం వృద్ధిరేటును నమోదు చేస్తూ కొత్త రికార్డులు నమోదు చేస్తోంది. జనాభాలో దాదాపు 60 శాతం ప్రజలు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఆధారపడిన వ్యవసాయరంగానికి సాగుయోగ్యమైన భూమి కుదించుకుపోవడంతో సేద్యపు పనులు మాని ప్రజలు వలసలు వెళ్లేవారు. సగంమంది వలసపోగా మిగిలినవారు ఎవుసం చేద్దమంటే నీళ్లు లేవు. బావులు లేదా బోర్లలో నీళ్లుండి పంటలేస్తే కరెంటు ఎప్పుడొస్తుందో తెలీదు. మోటర్లు కాలిపోవుడు, ఎవుసం ఆగిపోవుడు.. వీటికి తోడుగా నకిలీ విత్తనాలు దిగుబడిని తగ్గించడం... ఏ ఊరు చూసినా ఇదే తంతు. పంటలు పండటమే గగనం అనుకుంటే పండిన పంట కొనేవాళ్లు లేక, కొన్నా గిట్టుబాటుధర దొరక్క నానాయాతన పడేవారు. పట్టెడన్నం పెట్టే రైతుకు పడరాని పాట్లు. ఎక్కడ చూసినా రైతు ధర్నాలు, రాస్తారోకోలు. గతకాలపు జ్ఞాపకాలు గుర్తుకొస్తే గుండె జలదరిస్తది. కానీ తెలంగాణ వచ్చినంక కేసీఆర్ నాయకత్వం పటిష్ట ప్రణాళికలతో వ్యవసాయాన్ని కొత్త పుంతలు తొక్కించింది. 2014-15 యాసంగిలో 28.18లక్షల ఎకరాల్లో మొత్తం పంటల సాగు నమోదయింది. 2020-21లో 67.17 లక్షల ఎకరాల్లో పంటలు వేయగా 2023లో యాసంగిలో 68.53 లక్షల ఎకరాల్లో పంటలు సాగయ్యాయని వ్యవసాయశాఖ అధికారికంగా విడుదల చేసిన నివేదికలు పేర్కొంటున్నాయి. అంటే ఎనిమిదేళ్ల లోపే రాష్ట్రంలో ఒక్క యాసంగి సీజన్‌లోనే 40.35 లక్షల ఎకరాల్లో సాగు పెరిగిందన్నమాట. 2014 నాటికి సాగు విస్తీర్ణం కోటీ 34 లక్షల ఎకరాలు కాగా 2021 నాటికి అది 2 కోట్ల 3 లక్షల ఎకరాలకు పెరిగింది. ఇది కాకుండా ఏటా 11.50 లక్షల ఎకరాలలో ఉద్యాన పంటలు సాగవుతున్నాయి. 2014-15 నాటికి ధాన్యం ఉత్పత్తి 68 లక్షల టన్నులు మాత్రమే ఉండగా, 2021-22 నాటికి 2.49 కోట్ల టన్నులకు చేరింది. అన్ని పంటల ఉత్పత్తి కలిపి 3.50 కోట్ల టన్నులకు చేరుకుంది. కరోనా విలయంలోనూ తెలంగాణ దిగుబడులు ఏ మాత్రం తగ్గకపోగా మరింత పెరగడం ప్రభుత్వ ఉత్కృష్ట ప్రణాళికలకు తార్కాణం. 2019-20 సంవత్సరంలో తెలంగాణలో 193 లక్షల మెట్రిక్ టన్నుల వరిధాన్యం పండింది. అందులో 111 లక్షల 26 వేల మెట్రిక్ టన్నులను ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎఫ్‌సీఐ) తెలంగాణ నుంచే సేకరించింది. ఎఫ్‌సీఐ జాతీయస్థాయిలో సేకరించిన ధాన్యంలో తెలంగాణ వాటా 14.33 శాతంగా రికార్డయ్యింది. వరి ధాన్యం సేకరణలో తెలంగాణ దేశంలోనే రెండవ రాష్ట్రంగా నిలిచిందని స్వయంగా ఎఫ్‌సీఐ ఆనాడే ప్రకటించింది. ఇక 2020 సంవత్సరం యాసంగిలోనే మన రాష్ట్రం ఎఫ్‌సీఐకి 64 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించి అందించింది. ఎఫ్‌సీఐ దేశవ్యాప్తంగా సేకరించిన మొత్తం ధాన్యంలో 55 శాతం మనదే కావడం గమనార్హం. ఒక్క వరిసాగులోనే కాదు, పత్తిలాంటి వాణిజ్యపంటలు 60 లక్షల ఎకరాల్లో సాగు చేయడం ద్వారా తెలంగాణ, దేశంలోనే పత్తిని అత్యధికంగా పండిస్తున్న రెండో రాష్ట్రంగా అవతరించింది. ఈ ప్రగతి గ్రామాల్లో కూలీల వలసలను నిలువరించింది. ఉన్న ఊర్లోనే ఉపాధి చూపిస్తున్నది. గత సంవత్సరం వరి ధాన్య సేకరణపై, కొనుగోలుపై కేంద్రానికి, తెలంగాణ ప్రభుత్వానికి మధ్య ప్రతిష్టంభన ఏర్పడినప్పటికీ ఈ ఆర్థిక సంవత్సరం తెలంగాణ నుంచి 54 లక్షల మెట్రిక్ టన్నుల ముడిబియ్యాన్ని సేకరించాలని కేంద్రం నిర్ణయించుకోవడం ముదావహం. 2022%--%23 రబీ సీజన్‌లోనే 69.24 లక్షల ఎకరాల్లో తెలంగాణలో పంటలు పండగా ఒక్క వరిపంటను 53.71 లక్షల ఎకరాల్లో పండించడం రికార్డుగానే చెప్పాలి. ఇంతవరకు జరిగిన సాగును చూసినట్లయితే ఈ సంవత్సరం యాసంగిలోనే తెలంగాణ 1.5 కోట్ల టన్నుల వరి ధాన్యాన్ని పండించవచ్చని అంచనా వేస్తున్నారు. గత నాలుగేళ్లలోనే వరి ఉత్పత్తిలో దేశంలోనే రెండో స్థానంలో నిలిచిన తెలంగాణ ఈ యాసంగి సీజన్‌లోనే దేశంలో ప్రథమ స్థానానికి చేరనుందని భావిస్తున్నారు. చరిత్రలో ఏ ప్రభుత్వమూ తలచని, ఏ నాయకుడి ఊహకు సైతం అందని పథకాలు 'రైతుబంధు', 'రైతు బీమా'. 'రైతుబంధు' పథకం ద్వారా లబ్ధి పొందేవారిలో 41 లక్షల మంది రెండెకరాలలోపున్న రైతులు, 11 లక్షల మంది ఐదు ఎకరాలలోపున్నవారు ఉన్నారు.

# దక్షిణాది దారి చూపుతుంది...



విధ్వంసకర విధానాలు, ప్రజా వ్యతిరేక చర్యలు, మతతత్వ ఎజెండాతో ముందుకు సాగుతున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం ఏర్పడి తొమ్మిదేళ్లు పూర్తయింది. తొమ్మిదేళ్లుగా దేశాన్ని తప్పుడు మార్గంలో నడిపించిన తర్వాత ... మత సామరస్యాన్ని, సమాఖ్య విధానాన్ని, దేశ శ్రేయస్సును తిరిగి పొందాల్సిన ఆవశ్యకత నేడు ఎంతైనా వుంది. ఈ నేపథ్యంలో దేశ పరిస్థితులకు సంబంధించిన అనేక అంశాలపై... ఐఐటి ముంబై బయో మెడికల్ ఇంజనీరింగ్ విశ్రాంత ఆచార్యుడు, రచయిత, సామాజిక పరిశీలకుడు డా॥ఎ.ఎం.రామ్ పునియాని...'దేశాభిమాని' పత్రికకు తన అభిప్రాయాలను వెల్లడించారు. ఆ వివరాలు...

నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం పదవ సంవత్సరంలోకి అడుగుపెడుతోంది. మోడీ తొమ్మిదేళ్ల పాలనను ఎలా అంచనా వేయాలి?

2014లో స్పష్టమైన మెజారిటీతో నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి, మతపరమైన ఎజెండాను అమలు చేయడానికి ప్రయత్నాలు జరిగాయి. ఆర్ఎస్ఎస్ నేతృత్వంలోని ఈ ప్రభుత్వం హిందుత్వ జాతీయవాదంపై ఆధారపడి ఉంది. దేశంలోని మెజారిటీ ప్రజలకు హాని కలిగించే అనేక నిర్ణయాలు ఉన్నాయి. కాశ్మీర్‌కు ప్రత్యేక అధికారాలు కల్పించే ఆర్టికల్ 370ని తొలగించడం, పౌరసత్వ సవరణ చట్టం అమలు వంటివి ఇందుకు ఉదాహరణలు.

మరొకటి క్రోనీ క్యాపిటలిజంతో కూడిన ఆర్థిక విధానాలు. ఇందుకు అదానీ వ్యవహారం ఒక ఉదాహరణ మాత్రమే. మోడీ పాలనలో ఇలా గుత్తాధిపత్యం వేళ్లూనుకుని... ధనికులు మరింత ధనవంతులుగా, సామాన్యులు మరింత పేదలుగా మారే పరిస్థితి పెరిగిపోయిందని ఆక్స్‌ఫామ్ నివేదిక పేర్కొంది. పేదరికం రేటు పెరుగుతోంది. ధరలు చుక్కలనంటుతున్నాయి. మహిళలు, దళితులు, గిరిజనులు, మతపరమైన మైనారిటీలపై అఘాయిత్యాలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. తొమ్మిదేళ్లుగా మోడీ దేశాన్ని ఇదే తప్పుడు మార్గంలో నడిపించారు.

మోడీ ప్రభుత్వంలో నోట్ల రద్దు కీలకమైన చర్య. ఈ సమయంలోనే కోవిడ్ మహమ్మారి సమస్య వచ్చిపడింది. ఈ రెండు అంశాలపై ప్రభుత్వం ఎలా వ్యవహరించింది?

నోట్ల రద్దు, కోవిడ్ మహమ్మారి...ఈ రెండు సమస్యలు తలెత్తినప్పుడు మోడీ ప్రభుత్వం అత్యంత దారుణంగా వ్యవహరించింది. నోట్ల రద్దు పెద్ద తప్పు అని తేలింది. నోట్ల కోసం క్యూ లైన్లలో నిలబడి దాదాపు 600 మంది చనిపోయారు. నల్లధనాన్ని అరికట్టాలనే ఉద్దేశంతో నోట్ల రద్దును అమలు చేశారని, ఆ తర్వాత అది రెండింతలు పెరిగిందని గణాంకాలు చెబుతున్నాయి. రూ.2000 నోట్లను భారీ అంచనాలతో ప్రవేశపెట్టారు. కానీ ఇప్పుడు వెనక్కి తీసుకున్నారు. ఇవన్నీ ప్రధాని చొరవతో తీసుకున్న నిర్ణయాలే. ఇప్పుడు అది పెద్ద వైఫల్యం అని జనం నమ్ముతున్నారు. మహమ్మారిపై పోరాటంలో కేరళ తీసుకుంటున్న చర్యలు ఎవరికైనా ఆదర్శంగా నిలుస్తాయి. అయితే, దేశంలో లాక్‌డౌన్ ప్రకటించినప్పుడు, మోడీ ప్రజలకు మొత్తం ఆరు గంటల సమయం మాత్రమే ఇచ్చారు. చాలా చోట్ల ప్రజలు ఒంటరిగా ఉన్నారు. రైల్వే ట్రాక్ వెంబడి నడుచుకుంటూ తమ స్వంత ఊళ్లకు వలస వెళ్లిన అత్యంత దయనీయ దృశ్యం మనం చూశాం. దేశంలోని సామాన్యులకు హృదయ విదారకమైన అనుభవాలు ఎదురయ్యాయి.

దేశంలో మైనారిటీలు అనేక రకాల సమస్యలను ఎదుర్కొంటున్నారు. దీన్ని ఎలా అంచనా వేస్తారు?

ఇప్పుడు మైనారిటీలు ప్రతి రోజూ హింసను ఎదుర్కోవాల్సిన పరిస్థితి నెలకొంది. షాహీన్‌బాగ్ సమ్మె తర్వాత వారి మీద తప్పుడు కేసులు బనాయించడం, జైళ్లలో కుక్కడం సర్వసాధారణం అయిపోయింది. ఉమర్ ఖలీద్‌తో సహా చాలా మంది జైలులో ఉన్నారు. గొడ్డు మాంసం తిన్నందుకు పేద ప్రజలను గోరక్షక గుంపులు కొట్టి చంపిన ఘటనలున్నాయి. మరోవైపు, విద్వేషపూరిత ప్రచారం నిరంతరం కొనసాగుతోంది. అయితే ఇటువంటి ప్రచారానికి పాల్పడే అనురాగ్ ఠాకూర్, పర్వేష్ వర్మ, కపిల్ శర్మ వంటి వారిపై కేసు లేదు. జైలు శిక్ష కూడా లేదు. రాజ్యం తమతో ఉందని, మైనారిటీలపై దాడి చేయడానికి, ప్రాణాలు తీయడానికి లైసెన్స్ ఉందని సదరు విద్వేష ప్రచారకులు భావిస్తున్నారు. ఒక వర్గం క్రైస్తవులు బిజెపితో సాన్నిహిత్యాన్ని కొనసాగిస్తున్నప్పటికీ... క్రైస్తవులకు కూడా పెను ముప్పు పొంచి ఉంది. క్రైస్తవ ప్రార్థనా స్థలాలపై దాడులు జరుగుతున్నాయి. మణిపూర్, నాగాలాండ్‌లో క్రైస్తవులపై దాడులు జరుగుతున్నాయి. దేశ రాజధానిలో సైతం క్రైస్తవ చర్చిలకు నిప్పు పెట్టారు. ఈ విషయాన్ని అర్థం చేసుకోకుండానే కొందరు బిషప్ లు బిజెపికి దగ్గరయ్యేందుకు ప్రయత్నిస్తున్నారు.

దేశమంతటా మతతత్వం విస్తరిస్తున్న సమయంలో 'కేరళ స్టోరీ' వంటి చిత్రాలను రూపొందించారు. దీనికి ప్రధాని మద్దతు కూడా వుంది. లౌకిక కేరళ రాష్ట్రాన్ని అవమానించడానికి, అబద్ధాలను వ్యాప్తి చేయడానికి ప్రయత్నిస్తున్నారు...!

ఆ సినిమా వెనుక రెండు లక్ష్యాలున్నాయి. కేరళలో బిజెపి అంత తేలికగా గెలవలేదని దానికి అర్థమైపోయింది. అందుకే కేరళను ఉగ్రవాద కేంద్రంగా చిత్రించడం ఈ సినిమా ప్రాథమిక లక్ష్యం. మరొక అంశం ఏంటంటే, ముస్లింలు జిహాద్‌ను ప్రేరేపిస్తున్నారని, యువతులను ఐసిస్ వైపు ఆకర్షించేందుకు ప్రయత్నిస్తున్నారని చెప్పడం. 'కాశ్మీర్ ఫైల్స్' ఈ విధంగా రూపొందించబడిన మరొక చిత్రం. గోవా ఫిల్మ్ ఫెస్టివల్ జ్యూరీ దీనిని నిర్దిష్ట లక్ష్యాలతో తీసిన చిత్రంగా నిర్ధారించింది. 'కేరళ స్టోరీ'ని కూడా ఇదే తరహా చిత్రంగా వర్గీకరించవచ్చు. తప్పుడు సమాచారం ఆధారంగా ఈ సినిమా తెరకెక్కింది. లవ్ జిహాద్‌కు చెందిన 32,000 మంది హిందూ బాలికలు ఐసిస్ లోకి రిక్రూట్ అయ్యారని సినిమా చెబుతోంది. కేంద్ర ప్రభుత్వ లెక్కల ప్రకారం కేరళ నుంచి మొత్తం ఆరుగురు ఐసిస్‌లో చేరారు. వారిలో ముగ్గురు ముస్లింలు కాగా ఇద్దరు క్రైస్తవులు. హిందూ సమాజానికి చెందిన ఒక మలయాళీ మాత్రమే ఐసిస్ వైపు ఆకర్షితులయ్యారన్న కేంద్ర ప్రభుత్వ సమాచారం అందించకుండానే నకిలీ లెక్కలు తేల్చే ప్రయత్నం చేస్తున్నారు. 'కాశ్మీర్ ఫైల్స్' తరహా లోనే ఆర్ఎస్ఎస్, బిజెపి నేతలు 'కేరళ స్టోరీ'ని సమర్థిస్తున్నారు. దీనికి ప్రధాని కూడా మద్దతు పలుకుతున్నారు.

గిరిజన సామాజిక వర్గానికి చెందిన మహిళను రాష్ట్రపతిని చేశామంటూ గొప్పగా ప్రచారం చేసుకున్నారు. అయితే పార్లమెంట్ ప్రారంభోత్సవానికి రాష్ట్రపతిని దూరంగా ఉంచే పరిస్థితి నెలకొంది. దీనికేమంటారు?

పార్లమెంట్ ప్రారంభోత్సవం గురించి మాట్లాడే ముందు రామ మందిర నిర్మాణం గురించి చర్చించుకోవాలి. ఒక లౌకిక దేశంలో ఆలయ నిర్మాణ ప్రారంభోత్సవాలకు ప్రధాని వెళ్లకూడదు. రామ మందిరం విషయంలో అది ఉల్లంఘించబడింది. ఆర్ఎస్ఎస్ చీఫ్‌ని కూడా ఆహ్వానించారుగానీ...రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌ను పక్కన పెట్టారు. అసలు కారణం ఆయన దళితుడు కావడమే. ఇలాంటి మతపరమైన వేడుకల్లో దళితులు ఉండరాదన్న ఆర్ఎస్ఎస్ వైఖరి అలా నెరవేరింది. ఇది ఆర్ఎస్ఎస్ సొంత ఎజెండా అని...దళిత, గిరిజన సంఘాలు వారికి కేవలం ప్రచారాంశాలు మాత్రమేనని ఈ చర్యలు రుజువు చేస్తున్నాయి. పార్లమెంటు భవన ప్రారంభోత్సవానికి రాష్ట్రపతిని దూరంగా ఉంచడం ద్వారా ఈ విషయం మరింత స్పష్టంగా వెల్లడైంది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గిరిజన వర్గానికి చెందినవారు.

దీన్ని వ్యతిరేకిస్తూ ప్రతిపక్ష పార్టీలు ఒక్కటయ్యాయి. 21 రాజకీయ పార్టీలు కేంద్రం చర్యను విమర్శించాయి. మరోవైపు 14 పార్టీలు ప్రభుత్వం వెంట ఉన్నాయి. బిజెపి కి వ్యతిరేకంగా ప్రతిపక్షాలు ఏకం కావడం విశేషం. కర్ణాటకలో ఇది ఫలించింది. ఇది మంచి పరిణామం.


కేరళలో బిజెపికి ఒక్క సీటు కూడా లేదు. తమిళనాడులోనూ బిజెపి ఆ దరిదాపుల్లో లేదు. బిజెపిని అడ్డుకునేందుకు దక్షిణ భారతం ప్రయత్నిస్తోందని భావిస్తున్నారా?

మతపరమైన అంశాల పట్ల కేరళ ప్రభుత్వం ఆసక్తి చూపకపోవడం ఇందుకు మరో కారణం. తమిళనాడులో ద్రవిడ, పెరియార్ ఉద్యమాలు ఉన్నాయి. ఈ వాతావరణం బిజెపిని దూరం చేస్తుంది. కర్ణాటకలో మత ప్రాతిపదికన చీలికలు పెట్టే ప్రయత్నాన్ని ప్రజలు ఓడించారు. 'ఆపరేషన్ కమల్'కు కూడా వీలు లేని విధంగా ప్రజలు తీర్పు ఇచ్చారు. దక్షిణ భారతదేశం దేశానికి మార్గదర్శకంగా మారుతుందని ఈ పరిణామం తెలియజేస్తోంది.

బిజెపి వ్యతిరేక వాతావరణాన్ని పెంచేందుకు కిసాన్ లాంగ్ మార్చ్, రైతుల సమ్మె దోహదపడ్డాయంటారా?

ఈ వాతావరణాన్ని కాపాడుకుంటూ కలిసికట్టుగా ముందుకు సాగితే దేశంలో శుభవార్త వినవచ్చు.

# బాలలంతా బడికి



ప్రపంచ బాలల స్థితిగతుల గురించి, వారి జీవితాలను మెరుగు పరిచే ప్రక్రియ గురించి ఆలోచించే ఏకైక అంతర్జాతీయ సంస్థ ఐక్యరాజ్య సమితి (యుఎన్ఓ) అనుబంధ సంస్థ యునిసెఫ్. ఆకలి, దారిద్ర్యం, అనారోగ్యంతో బాధపడుతున్న బాలలు అన్ని దేశాల్లో ఉన్నారు. ముఖ్యంగా ఆఫ్రికా ఖండంలో ప్రతి దేశంలో ఉన్నారు. ఆకలి, దారిద్ర్యంతో పాటు వెట్టిచాకిరి కూడా బాల్యాన్ని బాధ పెడుతూనే ఉంది. ఆ విధంగా ఇవి బాలల హక్కుల్ని హరిస్తున్నాయి. అయితే యుఎన్ఓ చొరవతో వివిధ దేశాలు బాలలు స్థితిగతుల గురించి సందర్భాన్ని బట్టి ఆలోచిస్తున్నాయి, స్పందిస్తున్నాయి కూడా. జూన్ 1వ తేదీన 'అంతర్జాతీయ బాలల దినోత్సవం' నిర్వహించాలని గుర్తించడం ద్వారా బాలల భవితకు భరోసా ఇచ్చిందని చెప్పవచ్చు.

1948వ సంత్సరంలో జరిగిన "ప్రపంచ మహిళా సమాఖ్య" అంతర్జాతీయ సమావేశంలో ప్రతి సంవత్సరం జూన్ ఒకటవ తేదీన "అంతర్జాతీయ బాలల దినోత్సవాన్ని జరపాలని నిర్ణయించింది. ఈ తీర్మానంపై సుమారు వందకు పైగా దేశాలు సంతకం చేశాయి. అప్పటి నుండి ఆరోజున "అంతర్జాతీయ బాలల దినోత్సవాన్ని" నిర్వహిస్తున్నారు. 1989 సంవత్సరంలో అంటే సుమారు 41 సంవత్సరాల తరువాత యుఎన్ఓ సమక్షంలో సభ్య దేశాలు (భారత్ కూడా) బాలలకు ఏ కష్టం రాకుండా చూసుకుంటామనే భరోసాతో కూడిన ఒప్పందంపై సంతకాలు చేశాయి.

ఈ ఒప్పందం ప్రకారం ఆయా దేశాల ప్రభుత్వాలు, బాలలను అన్ని విధాలా ఆదుకోవాలి. ముఖ్యంగా పౌష్టికాహారం, విద్య, బట్టలు, నిత్యావసరాలను ఆయా దేశాల ప్రభుత్వాలు తప్పనిసరిగా కల్పించాలి. అయితే సంపన్న దేశాలు కూడా కేవలం బాలల్లో ముప్పాతిక శాతానికి మాత్రమే తిండి, బట్ట కల్పించగలుగుతున్నాయి. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న దేశాలు ముఖ్యంగా లాటిన్ అమెరికా దేశాలు, భారతదేశం బాలల్ని దారిద్ర్యం, ఆకలి భాదల నుంచి విముక్తి కల్గించ లేకపోతున్నాయి.

ఒక అంచనా ప్రకారం ప్రపంచంలో 80 శాతం బాలలు కటిక దారిద్ర్యంలో మగ్గుతున్నారు. యునిసెఫ్ నివేదిక ప్రకారం 1993 సంవత్సరంలో ప్రతి 1000 జననాల్లో 122 మంది బాల్యదశ దాటకుండానే మృతి చెందుతున్నారు. ముఖ్యంగా కరోనా వైరస్ ప్రభావం బాలల భవిష్యత్తుపై పడింది. వీరు గృహ హింసకు, బాల్య వివాహాలకు, అవమానాలకు గురయ్యారు. కొన్ని కోట్ల మంది బాలలు చదువు కొనసాగించడం ప్రశ్నార్థకంగా మారింది. బాలలు శారీరక, మానసిక సమస్యలతో సతమతమవుతున్న నేపథ్యం ఉంది. వలస కార్మికుల కుటుంబాలలో బాలల కష్టాలు వర్ణనాతీతం.

అలాగే ప్రపంచ ఆరోగ్య నివేదిక ప్రకారం రెండున్నర కోట్ల మంది బిడ్డలు పుడితే వారిలో సుమారు 13 లక్షల మంది 28 రోజుల్లోనే చనిపోతున్నారు. ఈ పరిణామాలు ఆందోళన కల్గించే విషయాలే. బాలల అభ్యున్నతి, దేశాభివృద్ధి చదువుతో ముడిపడి ఉంది. ఇది గమనించిన యుఎన్ఓ సభ్య దేశాలు బాలలకు చదువును ఉచితంగా అందిస్తామనే తీర్మానాలు చేశాయి. వాగ్దానంతో కూడిన భరోసా తీసుకోవడం జరిగింది. ఈ క్రమంలోనే...మన దేశంలో ఉచిత నిర్బంధ విద్యా హక్కు చట్టం-2009 సాధ్యమయింది. ఈ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో త్రికరణశుద్ధిగా అమలు చేసినప్పుడే నిజమైన "అంతర్జాతీయ బాలల దినోత్సవం" ఫలితాలు అందినట్లవుతుంది. అప్పుడే యుఎన్ఓకి భారతదేశం చేసిన వాగ్దానం అమలు అయినట్టు. ఆ దిశగా భారతదేశం ప్రయత్నాలు కొనసాగిస్తుందని ఆశిద్దాం.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు



బోనకల్ జూన్ 2 ప్రజా పాలన ప్రతినిధి: మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ మండల కార్యాలయంలో శుక్రవారం ఘనంగ తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల నిర్వహించారు. మండల అధ్యక్షులు చేబ్రోలు మల్లికార్జున రావు బోనకల్ మండల పార్టీ కార్యాలయం , ఖమ్మం క్రాస్ రోడ్డులోని జయశంకర్ విగ్రహం వద్ద జెండా ఆవిష్కరణ చేశారు. అమరవీరుల స్థూపం వద్ద పుల వేసి ఘనంగ నివాలర్పించారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ఎస్ మండల కార్యదర్శి మోదుగుల నాగేశ్వరరావు, మాజీ మండల అధ్యక్షులు బంధం శ్రీనివాసరావు, మాజీ జెడ్పిటిసి బానోత్ కొండ, ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ సైదా, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు మూడవత్ సైదా, భూక్యా లక్య, బీ ఆర్ఎస్ నాయకులు గద్దల వెంకటేశ్వర్లు, రేగళ్ల వీరయ్య, తన్నీరు పుల్లయ్య, కొమ్మినేని వెంకటేశ్వరరావు, ముక్కపాటి వీరయ్య, భూపతి,మండల కమిటీ సభ్యులు, అనుబంధం కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జంట కార్పొరేషన్లలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



మేడిపల్లి, జూన్ 2 (ప్రజాపాలన ప్రతినిధి) :తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జంట కార్పొరేషన్లైన పీర్జాదిగూడ, బోడుప్పల్ లలో రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు పీర్జాదిగూడ మున్సిపల్ కార్యాలయ ఆవరణలో కమిషనర్ వంశీకృష్ణ, డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్, కార్పొరేటర్లతో కలిసి మేయర్ జక్క వెంకట్ రెడ్డి జాతీయ జెండాను ఎగరవేశారు. బోడుప్పల్ కార్పొరేషన్ కార్యాలయ ఆవరణలో డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీ రవి గౌడ్, కార్పొరేటర్లతో కలిసి మేయర్ సామల బుచ్చిరెడ్డి జాతీయ జెండాను ఎగరవేశారు. మేడిపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి జాతీయ జెండాను ఎగరవేశారు. బోడుప్పల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ అధ్యక్షులు మంద సంజీవరెడ్డి ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మద్ది యుగంధర్ రెడ్డి, కౌడే పోచయ్య, అనంతరెడ్డి, బండారి మంజుల రవీందర్, దొంతరబోయిన మహేశ్వరి కృప సాగర్, కొత్త చందర్ గౌడ్, కో ఆప్షన్ సభ్యులు రంగా బ్రహ్మన్న గౌడ్, నాయకులు పప్పుల అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆవిర్భావ సంబరాలు...



ఎర్రుపాలెం జూన్ 2 శుక్రవారం (ప్రజాపాలన ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రమంతా నేడు ఆవిర్భావ దినోత్సవ సంబరాలను జరుపుకున్నారు. ఎర్రుపాలెం మండలం కేంద్రంలోని టిఆర్ఎస్పార్టీ కార్యాలయం నందు మధిర వ్యవసాయం మార్కెట్ మాజీ చైర్మన్ చావా రామకృష్ణ ,మండల ఎంపీపీ దేవరకొండ శిరీష ,ఎర్రుపాలెం సర్పంచ్ మొగిలి అప్పారావు, టౌన్ పార్టీ అధ్యక్షులు రాము, జెండా ఆవిష్కరణ చేశారు.అనంతరం తెలంగాణ ఏర్పాటు గురించి మండల పార్టీ అధ్యక్షులు పంబి సాంబ శివరావు మాట్లాడుతూ అనేక పోరాటాలు ఎందరో యువతులు ప్రాణత్యాగము చేసి బలిదానాల ఆత్మగౌరవం మీద ఏర్పడిన రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని సాంబశివరావు కొనియాడారు . ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి యన్నం శ్రీనివాస్ రెడ్డి , ఎర్రుపాలెం సొసైటీ అధ్యక్షులు మూల్పూరి శ్రీనివాసరావు ,యువజన అధ్యక్షుడు కొండెపాడు సాంబశివరావు ,మహిళా మండల అధ్యక్షులు పులి శిరీష, స్థానిక ఎంపిటిసి షేక్ మస్తాన్ వలి, భీమవరం ఎంపీటీసీ సంక్రాంతి కృష్ణారావు, సర్పంచ్ శివాజీ ,ఎంపీటీసీ కిషోర్ బాబు ,రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ ఏమి రెడ్డి బాలరాజు రెడ్డి, రేమిడి చర్ల ,సర్పంచ్ పురుషోత్తమ రాజు ,గుర్రాల పుల్లారెడ్డి, ఆకుల నాగేశ్వరావు,దేవరకొండ రవి, చినబాబు, గొల్లపూడి యాకోబు, జ్వాలా సురేష్ ,వెంకటరత్నం ,ప్రభాకర్ రావు ,బీసీ నాయకులు తలుపుల విజయబాబు, మల్లవరం బాలాజీ ,మండల నాయకులు కలపాల ప్రవీణ్, తోట బాలరాజు ,దేవరకొండ చిరంజీవి ,మారబత్తుల వెంకన్న, ప్రభాకర్ రావు, తదితర నాయకులు పాల్గొన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం శుభ తరుణంలో కొత్తపాలెం గ్రామానికి చెందిన కత్తి రవి మండల రైతు సమన్వయ సమితి ఉపాధ్యక్షులుగా మండల పార్టీ అధ్యక్షులు కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి పార్టీ మండల రైతు ఉపాధ్యక్షుడిగా నియమించారు. వీరికి టిఆర్ఎస్ పార్టీ నాయకులు అభినందనలు తెలియజేశారు.

## పోచారం మునిసిపాలిటీకి ఉత్తమ మున్సిపల్ కమిషనర్‌గా ఎంపిక అయిన అర్ర సురేష్



మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ ప్రజా పాలన ప్రతినిధి:ఉత్తమ మున్సిపల్ కమిషనర్ గా ఎంపిక అయిన అర్ర సురేష్ పోచారం మున్సిపాలిటీ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం మరియు దశాబ్ది ఉత్సవాల సందర్భంగా మున్సిపాలిటీ లో ఉత్తమ సేవలందించినందుకు గాను, ప్రభుత్వ ఫ్లాగ్షిప్ కార్యక్రమాలు, తెలంగాణకు హరితహారం, వైకుంఠధామాల నిర్మాణం, పార్కుల అభివృద్ధి, బస్తీ దవాఖానాల నిర్మాణం,సంపూర్ణ పారిశుద్ధ్య నిర్వహణ, మొదలగు ముఖ్యమైన కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించడం, ODF++ అవార్డు గ్రీన్ అవార్డు సాధించడం లో కీలక పాత్ర వహించి పోచారం పురపాలక సంఘం ప్రజా ప్రతినిధుల సమన్వయంతో అభివృద్ధి పథంలో నడిపిస్తున్నందుకు జిల్లా యంత్రాంగం పోచారం పురపాలక సంఘం కమిషనర్ అర్ర సురేష్ ని ఉత్తమ మున్సిపల్ కమిషనర్ గా ఎంపిక చేసింది. ఈరోజు జిల్లా కలెక్టర్ కార్యాలయ, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల కార్యక్రమంలో గౌరవ రాష్ట్ర కార్మిక ఉపాధి శాఖామాత్యులు చామకూర మల్లారెడ్డిగౌరవ జిల్లా కలెక్టర్ , గౌరవ అడిషనల్ కలెక్టర్ గౌరవ చైర్పర్సన్ బోయపల్లి కొండల్ రెడ్డి , వైస్ చైర్మన్ శ్రీ నానావత్ రేడ్యా నాయక్ ఉత్తమ కమిషనర్ అవార్డు ను అర్ర సురేష్ కి మరియు పోచారం పురపాలక సంఘంలో పారిశుద్ధ్య విభాగంలో అత్యుత్తమ సేవలు అందించినందుకు జే. శివారెడ్డి సిస్టం ఆపరేటర్, మరియు బి. సాయి కిరణ్ లకు కూడా జిల్లా మెడిటోరియస్ అవార్డు ప్రశంసా పత్రమునును సంయుక్తంగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా గౌరవ మంత్రి అవార్డు గ్రహీతలను అభినందించడం జరిగింది. మా పోచారం పురపాలక సంఘమునకు ఉత్తమ మున్సిపల్ కమిషనర్ అవార్డు మరియు ఇద్దరికీ ఉత్తమ మెరిటేరియస్ ఉద్యోగుల అవార్డులు రావడం మాకు చాలా గర్వంగా ఉందని గౌరవ చైర్పర్సన్ బోయపల్లి కొండల్ రెడ్డి మరియు వైస్ చైర్మన్ నానావత్ రేడ్యా నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత కమిషనర్ ఆర్ర సురేష్ గౌరవ మంత్రి కి జిల్లా యంత్రాంగానికి పోచారం పురపాలక సంఘం ప్రజాప్రతినిధులకు, మున్సిపల్ సిబ్బందికి, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు..

## లింగాయత్‌ల ర్యాలీ కి మేము వ్యతిరేకం : తెలంగాణ వీర శైవ లింగాయత్



హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి):జూన్ 4 రోజు నిర్వహించే లింగాయత్ ర్యాలీ హిందూ ధర్మానికి వ్యతిరేకంగా నిర్వహిస్తున్న ర్యాలీ అని, ఈ ర్యాలీ ని వ్యతిరేకించాలని తెలంగాణ వీర శైవ లింగాయత్ ఫెడరేషన్ అధ్యక్షుడు వీర మల్లేష్ తెలిపారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వీర శైవ లింగాయత్ నాయకులు వీర మల్లేష్,అశోక్,రుద్రమదేవి, ఈశ్వర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీర శైవ లింగాయత్ లు ఎవరు ఈ ర్యాలీ లో పాల్గొనవద్దని విజ్ఞప్తి చేశారు. తెలుగు రాష్ట్రాలలోని వారు ఎవరూ ర్యాలీలో పాల్గొనట్లేదని, కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాల నుండి వచ్చి తెలంగాణ రాష్ట్రంలో ర్యాలీలో పాల్గొంటున్నారన్నారు.తెలంగాణ రాష్ట్రం ద్వారా లబ్ది పొందుతున్నామని, చిరు వ్యాపారాలు చేసుకుని బ్రతికే తమతో రాజకీయాలు చేయొద్దన్నారు.లింగాయత్ లు తెలంగాణ లో ఎక్కువ శాతం లేరని, తెలంగాణ లో వీర శైవ లింగాయత్ లు 95 శాతం ఉంటారన్నారు.జూన్ 4 న ర్యాలీ వీర శైవ లింగాయత్ ల ఆధ్వర్యంలో జరుగుతుందని గ్రామాలలో చెపుతూ వీర శైవ లింగాయత్ లను తప్పుదోవ పట్టిస్తున్నారని, రాష్ట్రం లోని కొందరు లింగాయత్ నాయకులు ఇతర రాష్ట్రాల నుండి లింగాయత్ లను తీసుకు వస్తున్నారన్నారు. ప్రత్యేక ధర్మంకు,తమకు సంబంధం లేదని లింగాయత్ లు చెప్తే వీర శైవ లింగాయాత్ లు ర్యాలీ కి హాజరయ్యేందుకు సిద్ధం అన్నారు. తెలంగాణ లో లింగాయత్ లు, వీర శైవ లింగాయత్ లు కలిసి ఉన్నా ఇలా ప్రత్యేక ధర్మం పేరుతో విడగొట్టే ప్రయత్నం చెయ్యొద్దన్నారు.ఈ కార్యక్రమంలో వీర శైవ లింగాయత్ నాయకులు, శివాచార్యులు, మఠాధిపతులు, పీఠాధిపతులు, స్వామీజీ లు తదితరులు పాల్గొన్నారు.

## ఓణిల వేడుకలో పాల్గొన్న గుమ్మా రోషయ్య



తల్లాడ, జూన్ 2 (ప్రజాపాలన న్యూస్): బోనకల్ మండలం గోవింద పురం గ్రామం లో ఎర్రబోయిన కృష్ణ కళావతి వారి కుమార్తెలా ఓనిలా వేడుకకు హాజరై ఆశీర్వాదించిన వైరా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మ రోషయ్య. వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాల్లో తెలంగాణ ఆవిర్భావ ఉత్సవాలు..



ఎర్రుపాలెం జూన్ 2 శుక్రవారం (ప్రజా పాలన ప్రతినిధి): నేడు రాష్ట్రమంతా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ విజయోత్సవాలను అత్యంత వైభవోపేతంగా జరుపుకున్నారు. ఎర్రుపాలెం పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఎం సురేష్ ఆధ్వర్యంలో పతాక ఆవిష్కరణ చేశారు అనంతరం ఎంపీడీవో కార్యాలయం మరియు తహసిల్దార్ కార్యాలయం నందు ఎంపీపీ దేవరకొండ శిరీష జెండా ఆవిష్కరణ చేసి ఉత్సవాలను ఘనంగా ప్రారంభించారు ఈ విజయోత్సవాలలో ఎంపీడీవో శ్రీనివాసరావు ,ఎమ్మార్వో తిరుమల చారి, సిబ్బందిపాల్గొన్నారు అనంతరం ఎంఈఓ కార్యాలయం ,అదేవిధంగా వెలుగు కార్యాలయం నందు మండలంలోని వాడవాడల ఆవిర్భావ దినోత్సవము అత్యంత ఆనంద ఉత్సవాల మధ్య జరుపుకున్నారు.

## పోషణ అభియాన్ నరేంద్ర మోడీ కు ఇష్టమైన పథకం

**మేనమామల పిలుస్తూ అన్నప్రాసన చేపించడం నాకు దక్కిన అదృష్టం: బీపీ నాయక్**



బోనకల్ జూన్ 2 ప్రజా పాలన ప్రతినిధి:తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం లో పాల్గొంటూ ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ 9 సంవత్సరాల సుపరిపాలన పురస్కరించుకొని ఏర్పాటు చేసుకున్న కార్యక్రమం మహాజన్ సంపర్క్ అభియాన్ ఈ సందర్భంగా స్థానిక బోనకల్ గ్రామ అంగన్వాడీ కేంద్రాలలో కేంద్ర ప్రభుత్వం పథకాలపై లిరాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్, వైరా అసెంబ్లీ బిజెపి నేత బీపీ నాయక్ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు, పోషణ అభియాన్ లో భాగంగా నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం చేపట్టిన బాల బాలికల లిఅన్నప్రాసనలి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోషణ అభియాన్ అత్యద్భుత పథకమని, ప్రధాని నరేంద్ర మోడీ బాల బాలికలకు గర్భిణీ స్త్రీలకు సరైన సమయంలో సరైన పోషక పదార్థాలు అందించి సంవర్ధకమైన భారత్ ను భవిష్యత్ తరాలకు అందజేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం పసిపిల్లలతో సమయం గడపడం చాలా ఆనందాన్నిచ్చిందని, ఒక మేనమామగా పిలుస్తూ అన్నప్రాసన కార్యక్రమాన్ని జరిపించడం అదృష్టంగా భావిస్తున్నానని, నా అక్క చెల్లెలు, చిన్నారులందరూ ఆరోగ్యకరంగా ఉంటూ భారతదేశ మంచి భవిష్యత్తుకు తోడ్పడు అవ్వాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చిల్కానగర్ వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్‌కు ఉత్తమ సేవ అవార్డు



మేడిపల్లి, జూన్ 2 (ప్రజాపాలన ప్రతినిధి) :ఉప్పల్ మున్సిపల్ ఇంజనీరింగ్ భాగంలో వర్క్ ఇన్స్పెక్టర్గా పనిచేస్తున్న కేదార్ కు ఉత్తమ సేవ అవార్డు దక్కింది. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎల్బీనగర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జోనల్ కమిషనర్ పంకజ, ఎస్సీ అశోక్ రెడ్డి తదితరుల చేతుల మీదుగా ఆయన ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా కేదార్ మాట్లాడుతూ ఉప్పల్ చిలుకా నగర్ డివిజన్ ప్రజలకు తన వంతు సేవలందిస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు ఆయనను అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి





ఇబ్రహీంపట్నం జూన్ తేదీ2 ప్రజాపాలన ప్రతినిధి: రంగారెడ్డి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ ప్రాంగణంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి రెడ్డికి పోలీసులు గౌరవ వందనంతో జిల్లా యంత్రాంగం తరపున ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జిల్లా ప్రజలనుద్దేశించి మంత్రి మాట్లాడుతూ తొమ్మిదేళ్ల సూపరిపాలనను దిగ్విజయంగా పూర్తి చేసుకుని, పదవ సంవత్సరంలోకి అడుగిడుతున్న సందర్భంగా ప్రభుత్వం అట్టహాసంగా నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాల్లో సబ్బండవర్ణాలు భాగస్వాములు కావాలని మంత్రి పిలుపునిచ్చారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే కేసిఆర్ ప్రభుత్వ ధ్యేయమని, రాష్ట్ర అభివృద్దే అమరులకు అసలైన నివాళి అని అన్నారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో జిల్లాలో అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతిని వివరించారు. తెలంగాణ అమర వీరుల కుటుంబాలను ఆప్యాయంగా పలుకరిస్తూ, అమరవీరుల కుటుంబాలను సత్కరించారు. ప్రభుత్వం వారికి అన్నివిధాలుగా అండగా నిలుస్తుందని మంత్రి భరోసా కల్పించారు.జిల్లా జీవన జ్యోతి మహిళ సమాఖ్యకు 59 కోట్ల 22 లక్షల, 17 కోట్ల చెక్కులను మంత్రి అందజేశారు. ఆర్థిక పునరావాస పథకంలో భాగంగా 50,000/-ల చొప్పున ఏడుగురు ట్రాన్స్ జెండర్లకు చెక్కులను మంత్రి అందజేశారు. గిరిజన సంక్షేమ శాఖ తరపున పాండుకు వాహనమును అందజేశారు. కులాంతర వివాహం చేసుకున్న రెండు జంటలకు సోషల్ వెల్ఫేర్ శాఖ తరపున చెక్కులను మంత్రి అందజేశారు.

**అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకలను పురస్కరించుకుని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఆమనగల్, కడ్తాల్, శివరాంపల్లి, తలకొండపల్లి ప్రభుత్వ పాఠశాలల నుండి, స్టేట్ హోమ్ నుండి వచ్చిన చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరింపజేశాయి. సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించిన చిన్నారులకు మెమోంటోలు మంత్రి అందజేశారు.

**తెలంగాణ అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించిన మంత్రి, కలెక్టర్, ప్రజాప్రతినిధులు**

అంతకు ముందు ఉదయం 8.00 గంటలకు సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో అమరవీరుల స్మారక స్థూపానికి రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ అనిత హరినాథ్ రెడ్డి, ఎమ్మెల్సీలు దయానంద్, ఎగ్గె మల్లేష్, ఎల్.బి.నగర్ శాసన సభ్యులు సుధీర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హరీశ్, రాచకొండ పోలీస్ కమిషనర్ డి.ఎస్.చౌహాన్, జిల్లా అదనపు కలెక్టర్లు తిరుపతి రావు, ప్రతిక్ జైన్ ఘన నివాళులు అర్పించారు. 60 ఏళ్ల సుదీర్ఘ పోరాటం,14 ఏళ్ల కేసిఆర్ నాయకత్వంలో మలిదశ ఉద్యమ ఫలితంగా తెలంగాణ రాష్ట్రం కల సాకారం అయ్యిందని మంత్రి వేముల అన్నారు. అమరవీరుల త్యాగాల పునాదులపై, పోరాడి సాధించుకున్న తెలంగాణ నేడు అనేక రంగాల్లో యావత్ దేశానికి దిక్సూచిగా నిలుస్తూ సగర్వంగా తలెత్తుకుని నిలబడిందని అన్నారు. గడిచిన తొమ్మిదేళ్లలో సాధించిన అభివృద్ధి స్ఫూర్తితో ఇకముందు కూడా తెలంగాణ ప్రగతిలో అన్ని వర్గాల ప్రజలు మమేకం కావాలని పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో ఇబ్రహింపట్నం శాసన సభ్యులు మంచి రెడ్డి కిషన్ రెడ్డి, రాచకొండ పోలీస్ అధికారి, ట్రైనీ కలెక్టర్ కధీరవన్ ఫళని డీఆర్ఓ హరిప్రియ, ఇబ్రహీంపట్నం ఆర్డీఓ వెంకటాచారి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు వెంకటరమణ రెడ్డి, కలెక్టరేట్ ఏఓ ప్రమీల రాణి, జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ఎర్రుపాలెం జూన్ 2 శుక్రవారం (ప్రజా పాలన ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా నేడు ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ గావించారు .అనంతరం సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రజల చిరకాల వాంఛను అసెంబ్లీలో తెలంగాణ బిల్లు పాస్ చేయించిన సీఎల్పీ లీడర్ మరియు మధిర శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క కృషి ఎంతో వేడదెగదని వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు . ఎందరో పౌరులు ప్రాణ త్యాగం చేసి తెలంగాణను సాధించుకున్నా మన్నారు. యువత యొక్క ప్రాణ త్యాగాలను గుర్తు పెట్టుకోని సోనియమ్మ తల్లి తెలంగాణ ప్రజల చిరకాల వాంఛను తెలంగాణను ప్రజలకు అందించారు .ఆ తల్లి రుణం తీర్చుకునే సమయం ఆసన్నమైందని దానికి ప్రతి ఒక్క తెలంగాణ కార్యకర్త, ప్రజలు రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని గెలిపి లక్ష్యంగా కష్టపడి తెలంగాణను సాధించి సోనియమ్మకు కానుక ఇవ్వాలని అన్నారు .ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు శీలం ప్రతాపరెడ్డి, ఉపాధ్యక్షులు బండారు నరసింహారావు, శీలం శ్రీనివాసరెడ్డి, నాయకులు మల్లె లక్ష్మణరావు , అనుమోలు వెంకట కృష్ణారావు, షేక్ ఇస్మాయిల్, కంచర్ల వెంకట నరసయ్య ,యన్నం పిచ్చిరెడ్డి , గుడేటిబాబురావు ,దేవరకొండ వెంకటరత్నం ,నంద్రు జనార్ధన్, ఉపసర్పంచ్ దేవరకొండ అనిల్ కుమార్ ,బాణావతు శ్రీను , సూరం శెట్టి రాజేష్, గుడేటి మోహన్రావు, దేవరకొండ సుధాకర్, ఉయ్యూరు అప్పారావు ,అభిమానులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## బీసీ సంఘాల ఐక్య వేదిక ల జిల్లా లీగల్ అడ్వైజర్ కు ఘనసన్మానం



మంచిర్యాల టౌన్, జూన్ 02, ప్రజాపాలన: బీసీ సంఘాల ఐక్య వేదిక ల జిల్లా లీగల్ అడ్వైజర్ గా ఇటీవల ఎన్నికైన సీనియర్ న్యాయవాది రెడ్డి రాజుల రాములును మంచిర్యాల జిల్లా బార్ అసోసియేషన్ సభ్యులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. అనంతరం భార్ అధ్యక్షుడు కొత్త సత్తయ్య మాట్లాడుతూ బీసీల సామాజిక న్యాయం కోసం కృషి చేయాలని సూచించారు బీసీల ఐక్యతకు సంఘం అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బార్ కోశాధికారి గంగయ్య సీనియర్ న్యాయవాదులు రాజన్న ముల్కల కనకయ్య గురువయ్య అనిల్ రాజ్ సంతోష్ గౌడ్ పులి రాజమల్లు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్లో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



మేడిపల్లి, జూన్ 2 (ప్రజాపాలన ప్రతినిధి) :తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉప్పల్, రామంతాపూర్లలో రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ఉప్పల్ మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి జాతీయ జెండాను ఎగరవేశారు. రామంతాపూర్ డివిజన్లో మాజీ కార్పొరేటర్ గంధం జోష్న నాగేశ్వరావు ఆధ్వర్యంలో హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ వద్ద, నెహ్రూ నగర్ బద్ది పోచమ్మ ఆలయం వద్ద హైదరాబాద్ మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ జాతీయ జెండాను ఎగరవేశారు. ఉప్పల్లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, బీఎల్ఆర్ ట్రస్ట్ చైర్మన్ బండారు లక్ష్మారెడ్డి జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం లక్ష్మారెడ్డి ఉద్యమకారులను సన్మానించారు. రామంతాపూర్ హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ వద్ద కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేకల శివారెడ్డి, రాగిడి లక్ష్మారెడ్డి, పసుల ప్రభాకర్ రెడ్డి, కంది ఆగి రెడ్డిలు జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డీసీ అరుణకుమారి, కార్పొరేటర్లు బన్నాల గీత ప్రవీణ్, బొంతు శ్రీదేవి, బీఆర్ఎస్ నాయకులు మేకల మధుసూదన్ రెడ్డి, ఆకుల మహేందర్, అన్న బాలకృష్ణ, ఇంద్రసేనారెడ్డి, బాల్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మేనేజర్ రమ్యశ్రీ..




తల్లాడ, జూన్ 2 (ప్రజాపాలన న్యూస్) :తల్లాడ జిల్లా కేంద్ర సహకార బ్యాంకులో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో భాగంగా జాతీయ పతాకాన్ని బ్యాంకు మేనేజర్ రమ్యశ్రీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా వేడుకలు నిర్వహించటం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ సుమలత, బ్యాంకు సిబ్బంది చరిష్మా, ప్రజ్ఞ, ప్రభాకర్, ప్రదీప్, నాబార్డ్ కౌన్సిలర్ మురళీమోహన్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాల్లో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



బోనకల్ జూన్ 2 ప్రజాపాలన ప్రతినిధి: మండల కేంద్రంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో శుక్రవారం ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ప్రభుత్వ అధికారులు తాసిల్దార్, ఎంపీడీవో, పోలీస్ స్టేషన్,అనేక ప్రభుత్వ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలను జరుపుకున్నారు. మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపీపీ కంకణాల సౌభాగ్యం, తాసిల్దార్ కార్యాలయం నందు తాసిల్దార్ శ్వేత , పోలీస్ స్టేషన్ నందు ఎస్సై తేజావత్ కవిత , వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు జెండాను ఎగరవేసి రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బోడేపూడి వేణుమాధవ్, ఎం పి ఓ వ్యాకరణ సుబ్రహ్మణ్య శాస్త్రి, స్నేహాంజలి మండల సమైక్య అధికారి (ఏపి ఏం) పద్మలత, ఏ పీ ఓ బసవోజు కృష్ణకుమారి, గిర్దవర్ గుగులోతు లక్ష్మణ్, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు షేక్ జమాలుద్దీన్, వైస్ ఎంపీపీ గుగులోత్ రమేష్, బోనకల్ గ్రామ సర్పంచ్ భూక్యా సైదా నాయక్, నాయకులు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు, వైయస్సార్ టిపి మండల అధ్యక్షులు షేక్ మౌలాలి, మాజీ జెడ్పిటిసి బానోత్ కొండ, రావినూతల ఎంపీటీసీ కందిమల్ల రాధ, మండల సమైక్య అధ్యక్షురాలు సోనీ,ప్రభుత్వ అధికారులు కార్యాలయ సిబ్బంది, పోలీస్ శాఖ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజునక్యాంప్ కార్యాలయంలో జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి



ఇబ్రహీంపట్నం జూన్ తేదీ 2 ప్రజా పాలన ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకుని ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రంలో అమరవీరుల స్థూపానికి నివాళులర్పించి, తన క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి. మాట్లాడుతూ. మరెందరో బలిదానాలతో వచ్చిన ఈ తెలంగాణను అమరులను స్మరిస్తూ ఈరోజు తెలంగాణ బంగారు తెలంగాణ కోటి రతనాల వీణ గా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకల్లో జూన్ 22 వరకు జరుపుకోవాలని నియోజకవర్గ అధికారులకు కార్యకర్తలకు రోజుకొక కార్యక్రమాన్ని చేస్తూ తెలంగాణను మరింత ముందుకు తీసుకుపోయే విధంగా ప్రతి ఒక్కరు పనిచేయాలని తెలంగాణలో ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు గారు ఇచ్చిన పిలుపునందుకుని కార్యక్రమాలు కొనసాగించాలని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు మంచి రెడ్డి ప్రశాంత్ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్, యాచారం జెడ్ పి టి సి చిన్నోళ్ల జంగమ్మ యాదయ్య, ఇబ్రహీంపట్నం మున్సిపల్ వైస్ చైర్మన్ ఆకుల యాదగిరి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏర్పుల చంద్రయ్య, ఇబ్రహీంపట్నం ఎంపీపీ కృపేష్, వైస్ ఎంపీపీ ప్రతాప్ రెడ్డి, మంచాల ఎంపీపీ నర్మదా లచ్చిరాం, కౌన్సిలర్ నల్లబోల్ మమత శ్రీనివాస్ రెడ్డి, మొద్దు అంజిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు చిలకల బుగ్గ రాములు, చీరాల రమేష్, బిఆర్ఎస్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా అమరవీరుల స్థూపానికి నివాళులర్పించిన మర్రి నిరంజన్ రెడ్డి



ఇబ్రహీంపట్నం జూన్ తేదీ 2 ప్రజా పాలన ప్రతినిధి: ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు ఇబ్రహీంపట్నం నియోజకవర్గ నాయకులు మర్రి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో ఈరోజు అమరవీరుల స్థూపానికి నివాళులర్పించారు ఈ సందర్భంగా మర్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో నిధులు నియామకాల కోసం విద్యార్థుల ఆత్మహత్యలు చూడలేక తెలంగాణ కలను సహకారం చేసిన తెలంగాణ తల్లి సోనియా గాంధీ అని అన్నారు, పోరాడి సాధించుకున్న తెలంగాణలో నిధులు నియామకాలు లేక ఇబ్బందులు పడుతున్న ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడం పక్కన పెట్టి తెలంగాణ రాష్ట్రంలో ఏదో సాధించామన్న గొప్పగా దశాబ్ది వేడుకలు జరుపుకోవడం చాలా అస్య స్పదంగా ఉందన్నారు, గౌరవనీయులు భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి రాష్ట్ర సాధన కోసం తన మంత్రి పదవిని త్యాగం చేశారని గుర్తు చేశారు, ప్రజలను ప్రలోభాలకు గురిచేసి ఓట్ల కోసం మభ్యపెట్టి ఉచిత హామీలతో రాష్ట్ర ప్రభుత్వం పబ్బం గడుపుతుందని ఈ సందర్భంగా తెలిపారు, తెలంగాణ రాష్ట్ర సాధనలో కాంగ్రెస్ పార్టీ పాత్ర కీలకమైందని తెలియజేశారు, కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్ర%శీ% అభివృద్ధి చెందాలన్న కన్న కళలు సాకారం కావాలంటే కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవాలని ఈ సందర్భంగా ప్రజలను కోరారు, ఈ కార్యక్రమంలో నాయకులు మరియు కౌన్సిలర్లు ఎదుల జంగారెడ్డి,మర్రి రామ్ రెడ్డి, రజనీకాంత్ గౌడ్, మాజీ సర్పంచ్ భూపతి గల రాజు, మైపాల్ రెడ్డి,యాచారం నరేందర్ రెడ్డి, కమలాకర్ రెడ్డి, శోబన్ రెడ్డి, తిరుమలరెడ్డి, ప్రదీప్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యవంతంగా ఉండాలంటే మొక్కలు నాటాలి..

**జన శిక్షణ సంస్థాన్ డైరెక్టర్ రాధాకృష్ణ..**



తల్లాడ(ఖమ్మం), జూన్ 2 (ప్రజాపాలన న్యూస్): సమాజంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలంటే తప్పనిసరిగా మొక్కలు నాటాలని జన శిక్షణ సంస్థ ఖమ్మం జిల్లా డైరెక్టర్ వై రాధాకృష్ణ సూచించారు. జనశిక్షన్ సంస్థాన్ ఆధ్వర్యంలో జీ. 20 జన భాగీదారి ప్రజల భాగస్వామ్యం ఈవెంట్లో భాగంగా ఆయన శుక్రవారం మొక్కలు నాటారు. భారత ప్రభుత్వ ఆదేశాల అనుగుణంగా జీ.20 జన భాగీదారి ఈవెంట్ ఒకటే భూమి-ఒకటే కుటుంబం -ఒకటే భవిష్యత్ అనే నినాదంతో ప్రజల భాగస్వామ్యంలో స్థానిక ఖమ్మం పట్టణంలో గొల్లగూడెం ప్రభుత్వ పాఠశాలలో ఉచిత టైలరింగ్, శిక్షణ పొందుతున్న లబ్ధిదారుల సెంటర్లలో ఖమ్మం జిల్లా డైరెక్టర్ రాధాకృష్ణ పాల్గొని లబ్ధిదారుల తో పోస్టర్ రిలీజ్,చేసి మొక్కలు నాటి నారు, ఇంట్రెప్రెనేరియల్ స్లోగన్ రైటింగ్ ప్లే కార్డ్స్ తో ర్యాలీ నిర్వహించారు, రంగోలి, స్కిల్ కంపిటేషన్ నిర్వహించి ప్రైజెస్ అందించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం లో ప్రజలందరిని భాగసములను చేసి చైతన్య వంతులనుగా తీర్చి దిద్దాలని, భారత జాతి ఖ్యాతి ప్రపంచానికి చాటి చెప్పేవిందంగా తయారు కావాలని,ప్రతి ఒక్కరు స్వయం శక్తితో ఎదగాలన్నారు. చెట్లను పెంచుటవలన, నరకడం వలన కలిగే లాభ, నష్ట గురించి తెలిపారు. ప్రతివారిలోని ఆలోచనశక్తి పెంపొందించి దేశానికి ఉపయోగపడే నైపుణ్యం గలవారీగా ఆర్థిక పరిస్థితులు మెరుగు పర్చు కోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ జాస్మిన్, కవిత, చాందిని, శాంతి, నాగేశ్వరావు, జె యస్ యస్ స్టాఫ్,లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ప్రతి కార్యకర్త సైనికుల పోరాడి మధిర గడ్డపై ఎర్రజెండా ఎగరవేయాలి

**సిపిఎం మధిర నియోజకవర్గ ఇన్చార్జ్ పాలడుగు భాస్కరరావు**



బోనకల్, జూన్ 2 ప్రజాపాలన ప్రతినిధి: మండల పరిధిలోని రావినూతల గ్రామంలో గురువారం సిపిఎం రావినూతల ,బోనకల్ గ్రామాల జోన్ కమిటీ జనరల్ బాడీ సమావేశాన్ని మండల కమిటీ సభ్యులు తేల్లాకుల శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించటం జరిగింది. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరావు మాట్లాడుతూ మతోన్మాద బిజెపిని రాబోయే ఎన్నికల్లో ఓడించాలంటే వామపక్షాలు, ఇతర పక్షాలు ఏకం కావాలని అందుకు ఇప్పటినుండే ప్రణాళిక ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. మధిర నియోజకవర్గ ఇంచార్జ్ పాలడుగు భాస్కర్ రావు మాట్లాడుతూ సిపిఎం ,సిపిఐ మధ్య సీట్ల సర్దుబాటు కుదిరాయని ప్రతి కార్యకర్త ఒక సైనికునిల పోరాడి మధిర గడ్డపై ఎర్రజెండా ఎగరవేయాలని పిలుపునిచ్చారు. మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరావు ప్రసంగించారు. ఈ సమావేశానికి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చింతలచెరువు కోటేశ్వరావు, జోన్ కన్వీనర్ గుగులోతు పంతు, శాఖ కార్యదర్శులు మంద వీరభద్రం, డాక్టర్ గోపి, జోనిబోయిన గురవయ్య, ఎరగని నాగరాజు, గుగులోతు నరేష్, నాయకులు ఎస్.కె నాగుల మీరా, లావూరి వెంకటేశ్వర్లు, మరీదు నారాయణ, దొండపాటి సత్యనారాయణ, గద్దె రామారావు, బానోతు నాగేశ్వరరావు, గండు సైదులు, బట్టా నాగేశ్వరరావు, కొమ్మినేని జగన్నాథం, బి విశ్వనాథం, శ్రీనివాస్, బి రాజు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని తెలుగు తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు



ఇబ్రహీంపట్నం జూన్ తేది 2 ప్రజాపాలన ప్రతినిధి: ఆదిబట్ల మున్సిపాలిటీ: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో భాగంగా కొంగరకలాన్ గ్రామంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం ఆయన నర్సాగళ్ల ప్రవీణ్ మాట్లాడుతూ. తెలంగాణదశాబ్ది ఉత్సవాలు పది సంవత్సరాల్లో అడుగు వేయడంతో తెలంగాణలో బలిదానాలతో వచ్చిన యి తెలంగాణ అమరుల సాక్షిగా తెలంగాణను సస్య శ్యామల చేయాలని అమరులకు గుర్తింపు పొందిన తెలంగాణను ముందుకు తీసుకపోవాలని సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర రావుగారు సంక్షేమ పథకాలతోటి తెలంగాణ కోటి రతనాల వీణగా తెలంగాణను బంగారు తెలంగాణగా తీర్చి దిద్దుతున్న ముఖ్యమంత్రి కి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ రాష్ట్రంలో పేదరికం నిర్మూలన చేసే విధంగా చూస్తారని ఆశిస్తూ తెలంగాణ జై అంటూ జై కొడుతున్న నర్సగళ్ల ప్రవీణ్ ఈ కార్యక్రమంలో కాకి రవీందర్, పిట్టల రవీందర్, కాకి మహేందర్, కాకి రాఘవేందర్, గోదాసు మధు, రాజ్ కుమార్, చెక్కల మహేందర్, పాల్గొని పూలమాల నేర్పించారు.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకల్లోజాతీయ జెండా ఆవిష్కరించి న చైర్మన్ బిట్ల వెంకట్ రెడ్డి



ఇబ్రహీంపట్నం జూన్ తేదీ 2 ప్రజా పాలన ప్రతినిధి: రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని రాచకొండ దండు మైలారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించిన చైర్మన్ బిట్ల వెంకట్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా వేడుకలు నిర్వహించి తెలంగాణ అమరవీరులను స్మరిస్తూ వారి చేసిన త్యాగం వృధా కాదఅని వారు ఆధించిన ఈ రాష్ట్రాన్ని సస్యశ్యామలంగా తీర్చే దిద్దాలని ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పదంలో ముందుకు తీసుకెళ్లే విధంగా కృషి చేస్తున్నారని సంక్షేమ పథకాలతోటి రాష్ట్రాన్ని సుందరంగా తీర్చి దిగుతున్నారని బంగారు తెలంగాణగా మార్చిన ఘనత మన సీఎం కేసీఆర్ అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహకార సంఘం పాలకమండలి సభ్యుడు సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్లు శ్రీవాణి చేతన



మేడిపల్లి, జూన్ 2 (ప్రజాపాలన ప్రతి నిధి) :తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను గోల్కొండ కోటలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేసి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్, రామంతాపూర్ కార్పొరేటర్ బండారి శ్రీవాణి వెంకటరావు మరియు జిహెచ్ఎంసి బిజెపి కార్పొరేటర్లు,బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు మరియు పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

## టి ఎస్ ఆర్ టి సి డిపో లో ఘనంగా తెలంగాణరాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



మధిర ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలోటిఎస్ఆర్టిసి మధిర డిపోలో డిపో మేనేజర్ ఎస్ దేవదానం గారి ఆధ్వర్యంలో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర 10వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించి, డిపో మేనేజర్ ఎస్ దేవదానం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరులకు నివాళు లు అర్పించారు. అలాగే అనేక రకాలుగా కృషి చేసిన విద్యావేత్తలకు, మేధావులకు,విద్యార్థులకు, కళాకారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇంచార్జ్ బి వెంకటేశ్వర్లు, ఆఫీస్ స్టాఫ్,సెక్యూరిటీ మరియు గ్యారేజ్ సిబ్బందితో పాటు డ్రైవర్ కండక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులు జేఏసీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



మధిర రూరల్ జూన్ 2 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో తెలంగాణ ఉద్యమ జేఏసీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద మధిర తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా దశాబ్ది ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. తెలంగాణ జేఏసీ నాయకులు చెరుపల్లి శ్రీధర్ జాతీయ జెండా ఆవిష్కరించారు. మధిర తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమకారుల జేఏసీ నాయకులు బెజవాడ రవిబాబు, మందడపు రామారావు, మేడికొండ కిరణ్, రామిశెట్టి నాగేశ్వరావు, మునుగోటికొండ, రామాంజనేయులు, సత్యనారాయణ తదితర ఉద్యమ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని తెలంగాణ అమరవీరులకు పూలతో ఘనమైన నివాళి అర్పించారు. ఉద్యమ జేఏసీ నాయకులు మలిదశలో మధిరలో జరిగిన తెలంగాణ ఉద్యమ పోరాట దృశ్యాలతో కూడిన ఫోటో ఆల్బమ్ ఏర్పాటు చేశారు.లి

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



మధిర రూరల్ జూన్ 2 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చి తెలంగాణను ఇచ్చిన సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ నాయకులుతెలంగాణ ప్రజల చిరకాల స్వప్నం నెరవేర్చటానికి అసెంబ్లీలో తెలంగాణ బిల్ పాస్ చేయించిన సీఎల్పీ లీడర్ మరియు మధిర శాసనసభ్యులు శ్రీ మల్లు భట్టి విక్రమార్కకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారుఎన్నో ఏండ్ల నాటి కల సాకారం సోనియమ్మ తోనే సాధ్యం అయిందిబంగారు తెలంగాణ కూడా కాంగ్రెస్ తోనే సాధ్యం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మధిర మండల పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లిసురం శెట్టికిషోర్లి జాతీయ జెండాను ఎగురవేసి సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియాగాంధీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారుఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నో ఏండ్ల నాటి పోరాటం ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కాంగ్రెస్ ప్రభుత్వంతో తల్లి సోనియా గాంధీ తో సాధ్యమైందని అన్నారు. ఎందరో అమరవీరుల త్యాగాలను, ఆత్మ బలిదానాలను దృష్టిలో పెట్టుకొని 2009 డిసెంబర్ 9న ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుపై కీలక ప్రకటన చేసి తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారని అన్నారు. గొప్ప గొప్ప సంస్కరణలన్ని కాంగ్రెస్ ప్రభుత్వంలోనే జరిగాయని స్వాతంత్ర ఏర్పాటు నుంచి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు వరకూ కాంగ్రెస్ పాత్ర లిఖించదగినదని అన్నారు. నేడు సీఎం కేసిఆర్ అబద్ధపు వాగ్దానాలతో గద్దెనెక్కి సోనియమ్మ ఆకాంక్షలను కాలరాస్తున్నాడని అసహనం వ్యక్తం చేశారు.

## ప్రభుత్వ కార్యాలయం నందు ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



మధిర జోన్ 2 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వ కార్యాలయాల్లో ఘనంగా తెలంగాణ రాష్ట్ర దినోత్సవ వేడుకలు నిర్వహించిన ప్రభుత్వ అధికారులుతాసిల్దార్ ఎంపీడీవో ఎక్సైజ్ సర్కిల్ ఆఫ్ పోలీస్ పంచాయతీరాజ్ అగ్రికల్చర్ విద్యుత్ శాఖ అనేక ప్రభుత్వ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలను నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు జెండాను ఎగరవేసిన రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు కార్యాలయ ఉద్యోగులు, మంది మరియు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ వారి ఆధ్వర్యంలో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



మధిర రూరల్ జూన్ 2 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో విద్యుత్ శాఖ వారి ఆధ్వర్యంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు సబ్ డివిజన్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలు సబ్ డివిజన్ ఏడిఈ ఎం అనురాధ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా సబ్ డివిజన్ కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేసి, అనంతరం దశాబ్ది ఉత్సవాలలో భాగంగా 5 వ తేదీన మధిర నియోజకవర్గ స్థాయిలో జరగబోతున్న విద్యుత్ విజయోత్సవ సంబరాల కార్యక్రమంలో ప్రజలందరినీ భాగస్వాములు కావాలని కోరుతూ మధిర టౌన్, మధిర రూరల్, ఎర్రుపాలెం, మామునూరు సెక్షన్ విద్యుత్ శాఖ సిబ్బందితో కలిసి మధిర పట్టణంలో నినాదాలు చేస్తూ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించి, విద్యుత్ విజయోత్సవ లలో ప్రజాప్రతినిధులు, రైతులు, పారిశ్రామికవేత్తలు, ప్రభుత్వం ద్వారా విద్యుత్ సబ్సిడీ లబ్ధి పొందే లబ్ధిదారులు మరియు ఇతర విద్యుత్ వాడకం దారులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని మధిర టౌన్, మధిర రూరల్, మామునూరు, ఎర్రుపాలెం అసిస్టెంట్ ఇంజనీర్స్ అనిల్ కుమార్, నాగేశ్వరరావు, శ్రీనివాసరావు, అనూష ముందుండి నడిపించారు. ఈ కార్యక్రమంలో అన్ని స్థాయిలలోని విద్యుత్ కార్మికులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దెందుకూరు సొసైటీ ఆవరణంలో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



మధిర రూరల్ జూన్ 2 ప్రజా పాలన ప్రతినిధి: మండలం పరిధిలో దెందుకూరు గ్రామంలో గ్రామ సొసైటీ చైర్మన్లికోటవెంకటకృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర 10వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా లిగ్రామ సొసైటీ చైర్మన్లి లికోట వెంకట కృష్ణ లి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరులకు నివాళులు అర్పించారు. అలాగే అనేక రకాలుగా కృషి చేసినవిద్యావేత్తలకు,మేధావులకు,విద్యార్థులకు, కళాకారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోట విజయశాంతి సొసైటీ సీఈఓ నెలకుదిటి వెంకటేశ్వరరావు సొసైటీ డైరెక్టర్లు గ్రామ పెద్దలు గ్రామప్రజలు మరియు సొసైటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 60 ఏళ్ల తెలంగాణ ప్రజల కలలను సహకారం చేసిన త్యాగశీలి సోనియా గాంధీ

**పీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గాలి దుర్గారావు**



బోనకల్ జూన్ 2 ప్రజా పాలన ప్రతినిధి:మండల కేంద్రంలోని శుక్రవారం రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రదాత, తెలంగాణా తల్లీ, ఏఐసిసి మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ చిత్ర పటానికి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కృతజ్ఞతలు తెలుపుతూ,పీసిసి సభ్యులు పైడిపల్లి కిశోర్ కుమార్,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు ఆమె చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరవై ఏళ్ల తెలంగాణా ప్రజల కలలను సాకారం చేసిన త్యాగ శీలి సోనియా గాంధీ అని కీర్తించారు. అమరుల ఆత్మా బలిదానాలు,త్యాగాలను చూసి చలించి పోయి మాట తప్పకుండా,మడమ తిప్పకుండా రాష్ట్రాన్ని ఇచ్చిన ధీర వనిత అని అన్నారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు నెరవేర్చిన సోనియా గాంధీ ఆశయాలకు అనుగుణంగా రానున్న రోజుల్లో సోనియా గాంధీకి కృత్ఞతగా 2024లో ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీని ఆదరించి అధికారంలోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన మేనిఫెస్టో ప్రతి కుటుంబానికి అందాలంటే కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో కుటుంబ పాలనకు అసత్యః,అబద్ధపు,మోసపూరిత హామీలకు చర్మ గీతం పాడి ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ను అధికారంలోకీ తీసుకొచ్చేందుకు ప్రతి తెలంగాణ బిడ్డ పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కలకోట సొసైటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు, మండల పరిషత్ ఉపాధ్యక్షులు గూగులోత్ రమేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు మరీదు శ్రీను,సర్పంచ్ మల్కారపు రవి, మండల ఎస్సీ,బీసీ సెల్ అధ్యక్షులు మారుపల్లి ప్రేమ్ కుమార్ కందుల పాపారావు, ఐఎన్టీయూసీ అధ్యక్షుడు శరత్, యువజన కాంగ్రెస్ నాయకులు భద్రు నాయక్, సేవల అధ్యక్షుడు చింతేట్ సురేష్ తదితరులు ఉన్నారు.

## వచ్చే ఎన్నికల్లో తెలంగాణాలో బిజెపి అధికారంలోకి వస్తుంది

**జమ్ముకాశ్మీర్ మాజీ డిప్యూటీ సీఎం నిర్మల్ సింగ్**



బోనకల్, జూన్ 2 ప్రజా పాలన ప్రతినిధి: రాబోయే ఎన్నికల్లో తెలంగాణాతో పాటు దేశంలోనూ బిజెపి విజయకేతనం ఎగరవేయడం ఖాయమని జమ్ము కాశ్మీర్ మాజీ డిప్యూటీ సీఎం నిర్మల్ సింగ్ అన్నారు. మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ, జిల్లా ఇంచార్జ్ కడగంచి రమేష్ లతో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ దేశానికి మోదీ అవసరమైన నేత అని అభివర్ణించారు. దేశం లో మారుమూల ప్రాంతాలకు రహదారులను విస్తరించిన ఘనత బీజేపీకే దక్కిందన్నారు. జమ్ములో ఆక్రమణదారులు, విభజన వాదుల నుంచి రాష్ట్రాన్ని విడిపించి, ప్రత్యేక హెూదా కల్పించడం బిజెపి విజయమేనన్నారు. మోదీ విశ్వనేతగా గుర్తింపు పొందిన క్రమంలో కాంగ్రెస్, టీఆర్ఎస్ ,కమ్యూనిస్టులు మాత్రం కుల మత, ఆర్థిక అసమానతల విధానంతో ప్రజలను మోసం చేస్తూ రాజకీయ లబ్ది పొందుతున్నారని తీవ్ర విమర్శలు చేశారు. దేశ సమగ్రతకు పాటుపడే పార్టీకి వ్యతిరేకంగా విద్రోహ శక్తులను తయారు చేసే పనిలో కొన్ని రాజకీయ పార్టీలు ఉన్నాయన్నారు. రాష్ట్రంలో బూటకపు మాటలతో పాలన సాగుతుందని, ప్రజా సంపదను కొల్లగొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రాన్ని నిరుద్యోగ రాష్ట్రంగా మార్చారన్నారు. ఈ సందర్భంగా అద్భుతంగా ప్రసంగించిన వైరా అసెంబ్లీ బిజెపి నేత బీపీ నాయక్ ను నవ జవాన్ గా అభివర్ణిస్తూ కెసిఆర్ నియంత్రత్వ కుటుంబ పాలనకు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరు పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా,మండలబిజెపి నాయకులు పాల్గొన్నారు.

## ఉప్పల్ మున్సిపల్ గ్రౌండ్లో ఘనంగా సమ్మర్ కోచింగ్ క్యాంపు ముగింపు వేడుకలు



మేడిపల్లి, జూన్ 2 (ప్రజాపాలన ప్రతినిధి) :ఉప్పల్ మున్సిపల్ క్రీడా మైదానంలో జిహెచ్ఎంసి ఎల్బీనగర్ జోన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 2023 సమ్మర్ కోచింగ్ క్యాంప్ ముగింపు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి పాల్గొని క్రీడల్లో విజయం సాధించిన జట్లకు బహుమతులు, సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. క్రీడాభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తున్నదని ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ డీసీ అరుణకుమారి,ఈఈ నాగేందర్ , స్పోర్ట్స్ ఇన్స్పెక్టర్ వెంకట్ రెడ్డి, మాజీ ఎంబీసీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, కార్పొరేటర్లు బన్నాల గీత ప్రవీణ్, స్వర్ణ రాజు, బొంతు శ్రీదేవి, పన్నల దేవేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు, గడ్డం రవికుమార్, సాయి జన శేఖర్, బన్నల ప్రవీణ్ ముదిరాజ్ పాల్గొన్నారు.

## భరత్ విద్యాసంస్థలలో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



మధిర జూన్ 2 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో స్థానిక భరత్ విద్యా సంస్థలలో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర 10వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ శీలం విద్యాలత,భరత్ విద్యాసంస్థల గౌరవ డైరెక్టర్ శీలం వెంకటరెడ్డి హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరులకు నివాళులు అర్పించారు. అలాగే అనేక రకాలుగా కృషి చేసిన విద్యావేత్తలకు, మేధావులకు,విద్యార్థులకు,కళాకారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా భరత్ స్కూల్ డైరెక్టర్, కరెస్పాండెంట్ డాక్టర్ కృష్ణారెడ్డి, రమ్యరెడ్డి మాట్లాడుతూ. కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జింకల కోటేశ్వరరావు,డీన్ రవీందర్ రెడ్డి,ఉమా,స్రవంతి, నాగరాజు,అజిమ్,త్రివేణి,గణేష్,విజయ భాస్కర్,స్నేహిత,శిల్ప,జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ జెండా ఆవిష్కరించిన సర్పంచ్ బూడిద రామిరెడ్డి



ఇబ్రహీంపట్నం జూన్ తేది 2 ప్రజాపాలన ప్రతినిధి:ఇబ్రహీంపట్నం మండలంలోని ఉప్పరిగూడ గ్రామంలో సర్పంచ్ బూడిద రాంరెడ్డి ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ వద్ద తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా సర్పంచ్ రామ్ రెడ్డి జండావిష్కరణ చేయడం జరిగింది ఈ సందర్భంగా సర్పంచ్ బూడిద రామ్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 9 సంవత్సరాల నుంచి కొన్ని 10లోకి అడుగు వేయడం తెలంగాణ రాష్ట్రం అమరుల త్యాగాల తోటి ఏర్పడిందని మహెూత్తర ఉద్యమం దాల్చి తెలంగాణ రాష్ట్రం తెచ్చుకున్న ఘనత అని ఆయన కొనియాడారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వార్డు సభ్యులు కో ఆప్షన్ సభ్యులు కార్యదర్శి పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు యువజన సంఘాలు మహిళా సంఘాలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## 43 సంవత్సరాలు విధులు నిర్వహించిన సొప్పరి నారాయణ పదవి విరమణ కావడంతో వారిని సత్కరించిన మున్సిపల్ చైర్మన్ కమిషనర్ వీడ్కోలు



ఇబ్రహీంపట్నం జూన్ తేదీ 2 ప్రజా పాలన ప్రతినిధి:రంగారెడ్డిజిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపల్ లో, గ్రామపంచాయతీ, నగర పంచాయతీలో వాటర్ మాన్ గా విధులు నిర్వహించి నేటికి 43 సంవత్సరాలుగా ఇబ్రహీంపట్నం ప్రజలకు సేవలు అందించిన సొప్పరి నారాయణ బిక్షపమ్మ దంపతులకు ఇబ్రహీంపట్నం మున్స పల్ చైర్మన్ కప్పరి స్రవంతి, వైస్ చైర్మన్ ఆకుల యాదగిరి, కమిషనర్ యూసుఫ్ , కౌన్సిలర్ల సమక్షంలో అధికారికంగా శాలువాతో సన్మానించి ధన్యవాదాలు తెలిపారు. సొప్పరి నారాయణ మాట్లాడుతూ. తెలంగాణ ప్రభుత్వంలో కేసీఆర్ రెండు సంవత్సరాలు అధికారికంగా కార్మికులకు అవకాశం కల్పించి 62 పొడగించడంతో రెండు సంవత్సరాలు సేవలందించానని వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## నక్కలగరుబులో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం



మధిర రూరల్ జూన్ రెండో ప్రజాపాలన ప్రతినిధి: మండలం పరిధిలో అనేక గ్రామ సర్పంచులు అధికారుల కలిసి ప్రజల మధ్య ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం అనేక సంక్షేమాలు తీసుకొచ్చి ప్రజలకు ప్రభుత్వానికి మధ్య నడుపుకుంటూ గ్రామపంచాయతీ అభివృద్ధిలో ముందుకెళ్తుందని గ్రామ సర్పంచులు పేర్కొన్నారు అనంతరం నక్కలగరుబుబుచ్చిరెడ్డిపాలెంలో తెలంగాణ దశాబ్ది ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా గ్రామ సర్పంచ్ మునగా వెంకట్రావమ్మ పంచాయతీ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి హేమలత పంచాయతీ సిబ్బంది గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఆల్ టైం రికార్డు క్రియేట్ చేసిన 'గుంటూరు కారం' మాస్ స్ట్రైక్




సూపర్ స్టార్ మహేష్ బాబు లేటెస్ట్ సెన్సేషనల్ మూవీ గుంటూరు కారం. త్రివిక్రమ్ తెరకెక్కిస్తున్న ఈ మూవీలో పూజా హెగ్డే, శ్రీలీల హీరోయిన్స్ గా నటిస్తున్నారు. ఇక హారికా హాసిని క్రియేషన్స్ బ్యానర్ పై దీనిని గ్రాండ్ లెవెల్లో సూర్య దేవర రాధాకృష్ణ నిర్మిస్తుండగా థమన్ సంగీతాన్ని, పీఎస్ వినోద్ ఫోటోగ్రఫిని అందిస్తున్నారు. ఈ భారీ ఫ్యామిలి యాక్షన్ మాస్ ఎంటర్టైనర్ నుండి నిన్న సూపర్ స్టార్ కృష్ణ గారి జయంతి సందర్భంగా మాస్ స్ట్రైక్ పేరుతో ఫస్ట్ గ్లింప్స్ టీజర్ ని రిలీజ్ చేసారు మేకర్స్. కాగా ఆ గ్లింప్స్ లో సూపర్ స్టార్ మహేష్ బాబు పవర్ఫుల్ మాస్ లుక్, స్టైల్, స్వాగ్, బీజీఎమ్, విజువల్స్ వంటివి అందరినీ ఆకట్టుకుని సూపర్ రెస్పాన్స్ సొంతం చేసుకున్నాయి. అయితే విషయం ఏమిటంటే, తాజగా ఈ మాస్ స్ట్రైక్ గ్లింప్స్ 24 గంటల్లో ఏకంగా 25 మిలియన్ వ్యూస్ సొంతం చేసుకుని ఆల్ టైం రికార్డు సొంతం చేసుకుని ఇంకా యూట్యూబ్ లో నెంబర్ వన్ స్థానంలో కొనసాగుతుంది. కాగా గుంటూరు కారం మూవీని అన్ని కార్యక్రమాలు ముగించి 2024 జనవరి 13 న గ్రాండ్ గా విడుదల చేయనున్నారు మేకర్స్.

## "పుష్ప 2" కి అక్కడ భారీ డిమాండ్.?

పాన్ ఇండియా ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా నేషనల్ క్రష్ రష్మికా మందన్నా హీరోయిన్ గా దర్శకుడు సుకుమార్ అయితే తెరకెక్కిస్తున్న మోస్ట్ అవైటెడ్ పాన్ ఇండియా సీక్వెల్ చిత్రం "పుష్ప 2 ది రూల్". మరి బాహుబలి 2, కేజీయఫ్ 2 ల తర్వాత అంతకు మించి సెన్సేషనల్ హైప్ ని రేపిన ఈ భారీ చిత్రం కోసం ఆడియెన్స్ నెక్స్ట్ లెవెల్లో ఎదురు చూస్తున్నారు.మరి మొదటి పార్ట్ తో 350 కోట్లకి పైగా వసూళ్లు అందుకున్న ఈ సినిమా నెక్స్ట్ 1000 కోట్లు అందుకుంటుంది అని ఇపుడు నుంచే బజ్ ఉంది. దీనితో భారీ డిమాండ్ ఏర్పర్చుకున్న ఈ చిత్రానికి లేటెస్ట్ గా శాండిల్ వుడ్ బిజినెస్ పై లేటెస్ట్ బజ్ తెలుస్తుంది. అయితే మేకర్స్ 30 కోట్ల మేర డిమాండ్ చేస్తుండగా కన్నడ బయ్యర్స్ 25 వరకు వెళ్తున్నారట. దీనితో 30 కోట్ల మేర గాని బిజినెస్ లాక్ అయితే టాలీవుడ్ నుంచి మరో బిగ్గెస్ట్ రికార్డు ఉన్న బిజినెస్ గా పుష్ప 2 నిలుస్తుంది అని చెప్పాలి.




## స్వయంభు కోసం నిఖిల్ రెమ్యునరేషన్ ఎంతంటే?




కార్తికేయ 2 తర్వాత యంగ్ హీరో నిఖిల్ కి పాన్ ఇండియా అప్పీల్ వచ్చింది. దీంతో సినిమా కథల ఎంపికలో యూనివర్సల్ టచ్ ఉండే విధంగా ప్లాన్ చేసుకుంటున్నారు. అందులో భాగంగా ఇప్పటికే స్పై అనే చిత్రాన్ని చేస్తున్నాడు. ఈ మూవీ సుభాష్ చంద్రబోస్ మరణం వెనుక మిస్టరీ ని చేధించే యువకుడిగా నిఖిల్ పాత్ర ఉండబోతోంది. కాన్సెప్ట్ అయితే కొత్తగా అందరికి రీచ్ అయ్యేలా ఉందని చెప్పొచ్చు.కొద్ది రోజుల క్రితం వీర్ సవార్కర్ లైఫ్ లో ఓ భాగం అయిన ది ఇండియా హౌస్ స్టొరీతో మూవీ కన్ఫర్మ్ చేశాడు. వి మెగా పిక్చర్స్ సమర్పణలో రామ్ చరణ్ అభిషేక్ అగర్వాల్ ఈ మూవీని పాన్ ఇండియా లెవల్ లో నిర్మిస్తోన్నారు. 19వ దశకంలో లండన్ లో జరిగే కథగా దీనిని ఆవిష్కరించబోతున్నారు. ఈ మూవీ ఫస్ట్ లుక్ టైటిల్ మోషన్ పోస్టర్ ని ఆవిష్కరించారు. ఇప్పుడు ఇండియన్ హిస్టరీ లో ఒక వారియర్ కింగ్ గా స్వయంభు అనే టైటిల్ మూవీని ఎనౌన్స్ చేశాడు. ఠాకూర్ మధు సమర్పణలో ఫిక్షల్ స్టూడియోస్ ఈ మూవీని భారీ బడ్జెట్ తో పాన్ ఇండియా ప్రాజెక్ట్ గా నిర్మిస్తోంది. ఈ మూవీతో భరత కృష్ణమా చారి దర్శకుడిగా పరిచయం అవుతున్నాడు. ఇదిలా ఉంటే కార్తికేయ 2కి నిఖిల్ 8 కోట్ల వరకు రెమ్యునరేషన్ గా తీసుకున్నాడు.అయితే ప్రస్తుతం చేయబోయే స్వయంభు చిత్రానికి రెమ్యునరేషన్ కాకుండా సినిమా లాభాల్లో వాటా తీసుకోవడానికి కమిట్ అయినట్లు తెలుస్తోంది. నిఖిల్ కెరియర్ లోనే భారీ బడ్జెట్ తో తెరకెక్కుతోన్న సినిమా ఇది కావడం విశేషం. కంప్లీట్ వార్ బ్యాక్ డ్రాప్ లో సరికొత్త ప్రపంచంలోకి స్వయంభు చిత్రంతో తీసుకొని వెళ్ళనున్నారంట. ఇక మోషన్ క్యాప్చర్ టెక్నాలజీ తోనే సినిమా కంప్లీట్ చేసి విజువల్ ఎఫెక్ట్ తో ఆవిష్కరించాలని అను కుంటున్నారు. దానికోసమే ఎక్కువ ఖర్చు చేస్తున్నారు. అలాగే నిఖిల్ కెరియర్ లో మొదటిసారిగా పవర్ ఫుల్ యాక్షన్ హీరో తరహా పాత్రని స్వయంభు మూవీలో చేయబోతున్నాడు. అందుకే రెమ్యునరేషన్ వదులుకొని సినిమా లాభాల లో వాటా తీసుకోవడానికి డిసైడ్ అయినట్లు తెలుస్తోంది.

## హీరో చెల్లిని పెళ్లి చేసుకుంది డబ్బు కోసం కాదు!

సల్మాన్ ఖాన్ సోదరి అర్పితఖాన్-ఆయుశ్ శర్మ ప్రేమించి పెళ్లి చేసుకున్న సంగతి తెలిసిందే. తొమ్మిదేళ్ల క్రితం ఇద్దరు వివాహం చేసుకున్నారు. ఈ దంపతులకు కుమారుడు..కుమార్తె కలరు. పిల్లపాపలతో వాళ్ల జీవితం సంతోషంగా సాగిపోతుంది. అయితే ఆయుశ్ శర్మని మాత్రం నాటి నుంచి డబ్బు కోసమే పెళ్లి చేసుకున్నాడంటూ సూటిపోటి విమర్శలు ఎదుర్కుంటూనే ఉన్నాడు. ఇప్పటికీ ఈ రకమైన కథనాల్లో ఆయుశ్ పేరు వినిపిస్తుంది.అర్పితఖాన్ సల్మాన్ సొంత సోదరి కాకపోవడంతోనే ఈ రకమైన విమర్శలు ఎదుర్కుంటున్నాడు. తాజాగా ఈ విమర్శలపై ఆయుశ్ శర్మ ధీటుగా స్పందించారు. 'అర్పిత చాలా శక్తివంతమైన అమ్మాయి. తనలాంటి మహిళ భార్యగా రావడం నా అదృష్టం. మా మీద జరిగే ట్రోలింగ్ మమ్మల్ని పెద్దగా బాధించదు. ఎందుకంటే అవన్నీ అవాస్తవాలే కాబట్టి.పై గా సినీ రంగంలో ఉన్నవారి విషయంలో ఇలాంటివన్నీ సహజంగా వస్తూనే ఉంటాయి. కానీ అర్పితని కేవలం డబ్బు కోసమే పెళ్లి చేసుకున్నాను అనే ప్రచారం నన్నెంతగానే బాధపెడుతుంది.నటుడిగా ఎదగడం కోసం ఇలా చేసానంటున్నారు. నేను డబ్బుని కాదు. అర్పితని ప్రేమించాను. అందుకు తనని పెళ్లి చేసుకున్నాను. ఆ విషయం తనకు...మా కుటుంబాలకు బాగా తెలుసు. వెకేషన్ కి వెళ్లినప్పుడు సల్మాన్ ఖాన్ డబ్బు వాడుకుంటానని అంటున్నారు.పెళ్లి కి భాయ్ రోల్స్ రాయిస్ కారు గిఫ్ట్ గా ఇచ్చాడని అంటున్నారు. మరి ఆ రోల్స్ రాయిస్ కారు నా దగ్గర ఎక్కడుందో మీరే చెప్పాలి' అని అన్నారు.అర్పిత అనాధ బాలిక. ఆమెని చిన్నప్పుడే సల్మాన్ ఖాన్ కుటుంబం దత్తత తీసుకుంది. ఆమెని పెంచి ప్రయోజకురాల్ని చేసి పెళ్లి చేసుకుంది కూడా సల్మాన్ ఖాన్. ఇక ఆయుశ్ శర్మ మాజీ కేబినెట్ మంత్రి సుఖ్ రామ్ మనవడు. 'లవ్ యాత్రి'..'అంతిమ్' చిత్రాల్లో నటించాడు. ప్రస్తుతం కొన్ని సినిమాలు చేస్తున్నాడు. అర్పితని వివాహం చేసుకున్నా! ఇంకా అతడేమి పెద్ద స్టార్ కాలేదు. ఇంకా ప్రయత్నాల్లోనే ఉన్నాడు.



## అమెరికాకు వెళ్లబోతున్న ఇండియన్




కమల్ హాసన్ సూపర్ హిట్ చిత్రం భారతీయుడు సినిమాకు సీక్వెల్ గా రూపొందుతున్న చిత్రం ఇండియన్ 2. శంకర్ దర్శకత్వంలో రూపొందు తున్న ఈ సినిమా షూటింగ్ ముగింపు దశకు చేరుకున్నట్లుగా సమాచారం అందుతోంది. ఈ సిని మా అనేక అవాంతరాలను దాటు కుని ముగింపు దశకు చేరుకుంది. వరుస ఏదో ఒక వివాదం కారణం గా సినిమా మొత్తం క్యాన్సిల్ అ య్యిందని అనుకుంటూ ఉండగా నిర్మాణ సంస్థకు మరియు దర్శకుడి కి మధ్య ఒప్పందం కుదరడంతో మళ్లీ మొదలు అయ్యింది. ఏ మాత్రం ఆలస్యం చేయకుండా ఇండియన్ 2 సినిమా ను బ్యాక్ టు బ్యాక్ షెడ్యూల్స్ లో షూట్ చేస్తున్నారు.ఒక వైపు చరణ్ తో గేమ్ ఛేంజర్ సినిమాను రూపొందిస్తున్న దర్శకుడు శంకర్ మరో వైపు ఇండియన్ 2 సినిమా యొక్క షూటింగ్ ను కూడా చకచక చేస్తున్నాడు.ఇక ఈ సినిమా యొక్క తాజా షెడ్యూల్ చెన్నై లో పూర్తి అయ్యింది. మరో వారం లేదా పది రోజుల్లో సినిమా యొక్క తదుపరి షెడ్యూల్ ను అమెరికాలోని లాస్ ఏంజిల్స్ లో ప్రారంభించబోతున్నారు.పది రోజుల పాటు అక్కడ కీలక సన్నివేశాలను చిత్రీకరించబోతున్నట్లుగా యూనిట్ సభ్యులు పేర్కొన్నారు. అమెరికాకు వెళ్లబోతున్న టీమ్ మెంబర్స్ ఇప్పటికే ఏర్పాట్లు మొదలు పెట్టినట్లుగా తెలుస్తోంది. ఇండియన్ 2 లాస్ ఏంజిల్స్ షెడ్యూల్ తో కీలక సన్నివేశాల చిత్రీకరణ పూర్తి అవ్వబోతున్నట్లుగా తెలుస్తోంది. ఈ సినిమా లో కమల్ హాసన్ తో పాటు కాజల్ అగర్వాల్.. రకుల్ ప్రీత్ సింగ్ సిద్దార్థ్.. సముద్రఖని.. బాబీ సింహా ఇంకా పలువురు ప్రముఖ నటీనటులు నటిస్తున్నారు. విక్రమ్ సినిమా తర్వాత కమల్ సినిమాలపై అంచనాలు భారీగా పెరిగాయి. పైగా ఇది శంకర్ సినిమా అవ్వడంతో పాన్ ఇండియా రేంజ్ లో భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమాను విడుదల తేదీని త్వరలో ప్రకటించే అవకాశాలు ఉన్నాయి.






## అభిరాం 'అహింస' పై అందరిలో ఆసక్తి




దగ్గుబాటి ఫ్యామిలీ నుండి వస్తున్న యువ హీరో అభిరాం. సురేష్ బాబు చిన్నకొడుకైన అభిరాం తొలిసారిగా అహింస మూవీ ద్వారా టాలీవుడ్ కి హీరోగా పరిచయం అవుతున్నారు. తేజ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాని ఆనంది ఆర్ట్ క్రియేషన్స్ బ్యానర్ పై కిరణ్ గ్రాండ్ గా నిర్మించారు. గీతికా హీరోయిన్ గా నటించిన అహింస నుండి ఇప్పటికే రిలీజ్ అయిన ప్రచార చిత్రలు అన్ని కూడా ఆకట్టుకుని ఆడియన్స్ లో మూవీ పై మంచి అంచనాలు ఏర్పరిచాయి.ఆర్ పి పట్నాయక్ సంగీతం అందించిన ఈ మూవీ లవ్, యాక్షన్, ఎమోషనల్ ఎంటర్టైనర్ గా తెరకెక్కింది. కాగా ఈ మూవీ గ్రాండ్ గా రేపు అనగా జూన్ 2న థియేటర్స్ లో రిలీజ్ కానుండడంతో సినిమా ఎలా ఉంటుందో, అలానే అభిరాం నటుడిగా ఏ రేంజ్ లో ఆకట్టుకుంటాడో అనే ఆసక్తి అందరిలో నెలకొంది. కాగా తొలి సినిమా అయినప్పటికీ కూడా అభిరాం బాగా నటించాడని, అలానే సినిమా కూడా తప్పకుండా అందరి అంచనాలు అందుకుంటుందని ఆశాభావాన్ని వ్యక్తం చేస్తోంది యూనిట్.

Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989